ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone Editorial—72127 Office—Three Lines—72126
Reg. H. 309
Date = 13-4-70
ఉదయం*
Largest Circulated Telugu Daily Published From The Capital

పెళ్లిండ్ల సీజన్‌కు కొత్తగా వచ్చినవి
బనారస్ చీరలు
అందమైన ఆకర్షణీయమైన రంగులు డిజైన్లలో గలవు
బనారస్ శారీ షోరూమ్
లిబర్టీరోడ్, హిమాయత్ నగర్, హైదరాబాద్-29
ఫోన్: 37603
మహమ్మద్‌యాకూబ్ అండ్ సన్స్ వారి
బ్రాంచి బనారస్
(Khan & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి
1/2/40

కాజారకాలు
కాటన్, సిల్క్ అండ్ వర్స్టెడ్ సింథటిక్స్
జంటనగరాలలో మేలిరకాలు లభించే ప్రదేశం
తేజూ మల్స్
టెక్స్‌టైల్ ఎంపోరియం
మహాత్మాగాంధి రోడ్, సికిందరాబాద్

సంపుటి : 10 సంచిక 189 * సికిందరాబాద్ 13—4—1970 సోమవారం * 6 పేజీలు : 12 పైసలు

ఎన్నికలలో అక్రమ పద్ధతుల నివారణకు తీవ్ర సంస్కరణలు

చట్టంలోమార్పులుచేయాలని ఎన్నికల కమిషన్ సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పిటిఐ)

ఎన్నికలలో అవినీతినీ, లోపాలను నిర్మూలించడానికై ఎన్నికల చటంలో కొన్ని తీవ్రమైన మార్పులు చేయాలని ఎన్నికల కమిషన్ తన నివేదికలో సిఫార్సు చేసినది

1968-69 సంవత్సరంలో దేశంలో అసెంబ్లీ, ఎన్నికలలో జరిగిన మధ్యంతరి ఎన్నికలపై ఎన్నికల కమిషన్ నివేదిక సమర్పించింది. ఎన్నికలలో బెదరింపులు, బలవంతం చేయడం, హింసాచర్యలను ప్రజలు ఏవగించుకునేట్టుగా నైతిక రంగంలో కృషిచేయాలని ఆయన సూచించారు

ఎన్నికల చట్టాన్ని సవరించడం అవసరమని అయితే ఈ ఒక్క చర్య సరిపోదని దీని వెనుకనే మరికొన్ని చర్యలు గైకొంటే తప్ప దీనివల్ల ఫలితం ఉండదని ఈ నివేదికలో చెప్పారు.

ఓటర్ల హక్కులు, బాధ్యతలను గురించి విస్తృతంగా ప్రచారం చేయడానికి ఒక కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ రూపొందిస్తున్నది.

వోట్లపై ఒత్తిడిగానీ బలవంతంగానీ చేయరాదనీ, హింసాచర్యలకు పూనుకోరాదనీ ప్రచారం చేయాలి "స్వేచ్ఛగా చర్చించి చట్టాలు సాగించడమే ప్రజాస్వామిక పద్ధతి" బలప్రయోగమూ, హింసాచర్యలూ ఈ ప్రజాస్వామ్య విధానం మూలస్వభావానికి విరుద్ధమైనవి "

"ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రయత్నాలు ఎంతెంతచేసినప్పటికీ, ఎన్నికలలో విజయసాధనకై బలప్రయోగానికీ, హింసాచర్యలకు తాము పూనుకోకూడదని రాజకీయ పార్టీలన్నీ చిత్తశుద్ధితో నిర్ణయించుకుంటే తప్ప స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో న్యాయంగా ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదు" అని ఈ నివేదికలో అన్నారు.

ఎన్నికల కమిషన్ తనవాదాన్ని సమర్థించుకోవడానికి పెక్కుమంది ఎన్నికల నిపుణుల ప్రంథాల భాగాలను, మతి ప్రంథాల భాగాలను విస్తృతంగా ఉదహరించింది రాజకీయ పార్టీల నాయకుల బాధ్యతే ఈ విషయంలో బృహతరమైనదనీ, ఎన్నికల పర్యటించవలసిన నీతి నియమాల సమయంలో ఈ నాయకులు ఆదర్శంగా వ్యవహరించి ఈ రంగంలో ప్రమాణాలను సమకూర్చాలి నాయకులు ఈ విషయంలో చేయవలిసినది చాలా ఉన్నది వారు ఇతరుల మార్గాన్ని చూపాలి గొప్పవాళ్ళు ఏది చేస్తే సామాన్యప్రజలు దానిని మనస్ఫూర్తిగా అనుసరిస్తారు.

ఎన్నికల చట్టాన్ని సవరించడంతో సరిపోదు. దీనిని చిత్తశుద్ధితో అమలు చేయడం అవసరమైనదే దీని ప్రయోజనం ఉంటుంది నేర్పుగా న్యాయంగా ఎన్నికలు నిర్వహించవలసి.

1967 ఎన్నికల తరువాత పార్టీ ఫిరాయింపులు విపరీతంగా సాగినవి. దీని ఫలితంగా పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినవి "ఏ ఒక పార్టీకి కూడా స్వయంగా పూర్తి మెజారిటీ లేదు శాసన సభలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో తాము పార్టీలు తమ ప్రజలకు చేసిన వాగ్దానాలను విస్మరించి పదే పదే పార్టీలు ఫిరాయించడం ప్రారంభించారు

ఈవిధంగా పార్టీలు ఫిరాయించడం అది కూడా పదే పదే చేయడంవల్ల అది చివరికు తమకే నష్టకరంగా పరిణమిస్తుందన్న సమయం వారు ముందు గమనించలేక పోయినారు.

అధికారాన్ని పదవినీ సాధించి లాభపడాలనే ఆశయే ఈ పార్టీ ఫిరాయింపులకు ప్రధాన కారణం. ఏ ఒక పార్టీకి పూర్తి మెజారిటీ లేకపోవడం వల్ల మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పడినవి మిశ్రమ ప్రభుత్వాలవల్లనే పార్టీ ఫిరాయింపులు మరింత అధికమైనవి

ఈ మిశ్రమ ప్రభుత్వాలవల్ల పరిపాలనలో సామ్యం పటిమ క్షీణించినదన్న అభిప్రాయాన్ని ఎన్నికల కమిషన్ వ్యక్తం చేసినది వేర్వేరు సిద్ధాంతాలు, సూత్రాలు, ప్రబోధించే రాజకీయ పార్టీల వారు అసంగతమైన రాజీకుదురుస్తున్నందువల్ల ఇదిఎటూ పొంతన కుదిరినందువల్ల పరిపాలనా వ్యవహారాలు కూటువడినవి

మిశ్రమ ప్రభుత్వాలు, విశ్వసనీయత ప్రభుత్వాలు స్థిరంగా కొనసాగలేవు కాబట్టి ఏ పురోగామి విధానాన్ని కూడా దృఢంగా అమలు చేయజాలవు ఆడుగడుగునా రాజీలతో అతుకుల బొంత విధానాలతో ముందుకు సాగుతాయి.

పార్టీల ఫిరాయింపుల కారణంగానే హర్యానా పంజాబ్, ఉత్తరప్రదేశ్ బీహార్ లలోని మిశ్రమ ప్రభుత్వాలు కుప్పగా కూలిపోయినవి

దేశంలో రాజకీయ పార్టీలు అధిక సంఖ్యలో ఉండడమే ఈ అనిశ్చితికి ప్రధాన కారణం ప్రస్తుతం ఎన్నికల కమిషన్ వద్ద సమోదయిన రాజకీయ పార్టీల సంఖ్య 75 తాత్కాలికంగా ఉన్న ఈ పార్టీల సంఖ్యను చాలావరకు తగ్గించాలి నూతనవస్థితమైనవైన కొన్ని పార్టీలు ఉంటేచాలు.

మనిలాలో తిరిగి భూకంపం

మనిలా, ఏప్రిల్ 12 (రాయిటర్)

మనిలాలో నేటి ఉదయం తీవ్ర భూకంపం సంభవించింది. ఎత్తైన భవనాలు కంపించాయి. వీధులలో గాజు ముక్కలు, శిథిలాలు చెల్లాచెదురుగా పడినాయి

గత ఆరు నెలలలో మనిలాలో భూకంపం సంభవించటం ఇది రెండవసారి

నేటి భూకంపంలో ఎవరైనా మృతి చెందినదీ లేనిదీ వెంటనే తెలియలేదు

యు.పి.మంత్రివర్గంలో చేరడానికి అధికార కాంగ్రెసు నిర్ణయం

తేదీ నిర్ణయం ఇంకా జరగవలసి త్రిపాఠీ వెల్లడి

లక్నో, ఏప్రిల్ 12 (యుఎన్ఐ)

రాష్ట్ర ప్రభుత్వంలో తాము చేరడానికి తానుగానీ, తన పార్టీగానీ ఇంతవరకు తేదీ నిర్ణయించుకోలేదని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు (అధికారపక్షం) శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడు అన్నారు.

కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ శ్రీ త్రిపాఠీ వానిలో ఏ విధమైన వాస్తవం లేదని ప్రజలను తప్పుదారిని పట్టించేవిగా అవి ఉన్నాయని ఆయన అన్నారు.

పుణిపూర్ సరిహద్దు పట్టణం తమదని బర్మా ప్రభుత్వ వాదన

ఇంఫాల్, ఏప్రిల్ 12 (పి టి.ఐ)

ఇంఫాల్ నుండి 65 మైళ్ళ దూరంలో భారత - బర్మా సరిహద్దుకు సమీపంగా ఉన్న మోరే అనే చిన్నపట్టణం తమ భూభాగంలోనిదేనని బర్మా వాదించినట్లు తెలుస్తున్నది

ఇటీవల ఆ ప్రాంతంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు జరుగుతున్నప్పుడు, బర్మా వైపుగా వాదించినట్లు అధికార వర్గాలవారు తెలిపారు.

మోరే చిన్న పట్టణమేకాని చాలా అభివృద్ధి చెందినది. రక్షణావసరాలు, తదితర అంశాల దృష్ట్యా ఆ పట్టణం అత్యంత కీలక స్థానంలో ఉన్నది.

పరిస్థితిని పరిశీలించే నిమిత్తం మణిపూర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ డి ఆర్ కోహ్లీ త్వరలో మోరే పట్టణం సందర్శిస్తారు

ఆ ప్రాంతంలో లోయాండ్ నదిని విడివికి రెండుగా విభజించినటయితే ఆ విభజన రేఖయే నిర్ణీతసరిహద్దు కాగా అక్కడ నుండి భారతి భూభాగంలోని సుమారు మూడువందల కిలోమీటర్ల ప్రాంతం తమ భూభాగంలోనిదేనని బర్మా ప్రభుత్వం వాదించినట్లు చెబుతున్నారు

మోరేపట్టణం, ఆ పరిసర ప్రాంతం ఎన్నడూ బర్మా భూభాగంలోనిది కాదనీ, ఐతే ప్రస్తుతం బర్మాలోని కిలాలోయి ప్రాంతం 1834 సంవత్సరం వరకు, మణిపూర్ భూభాగంలో ఉండినట్లు పూర్వపు ఒప్పందపత్రాలు తెలుపుతున్నవనీ ఇక్కడి అధికారులు నొక్కి చెబుతున్నారు

నేడే ఐ.ఎన్.టి.యు.సి. కార్యకర్తలసమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 12

ఐ. ఎన్. టి. యు. సి అనుబంధ కార్మిక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యకర్తల సమావేశం రేపు సాయంత్రం 5-30 గంటలకు నారాయణగూడాలోని ఐ ఎన్. టి. యు. సి హాలులో జరుగుతుంది సమావేశానికి ఐ ఎన్ టి యు సి రాష్ట్రాధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్ అధ్యక్షత వహిస్తారు

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి సమావేశంలో ప్రసంగిస్తారు కార్మిక నాయకులంతా సభకు హాజరు కావాలని కార్యదర్శి విజ్ఞప్తి చేసారు.

నాలుగుకోట్ల ఖర్చుతో శిశుసంక్షేమ పథకం

న్యూఢిల్లీ ఏప్రిల్ 12

మూడేళ్ళు నిండని పసుపు పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని సరఫరా చేసేందుకుగాను భారత ప్రభుత్వం ఒక పథకాన్ని సుమారుగా అమలు జరపబోతున్నది 1970-71లో ఈ పథకానికి ప్రభుత్వం లక్ష్యంగా 4 కోటి రూపాయలు బడ్జెట్‌లో కేటాయించింది

పుణిలో నివాసం ఎదుట పి. ఎస్. పి కార్యకర్తల ధర్నా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు. ఎన్. ఐ)

మణిపూర్‌కు గవర్నర్‌ప్రతిపత్తికావాలని కోర్కెకు మద్దతుగా పి ఎస్ పి మణిపూర్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ మణిహారిగోస్వామి, కార్యదర్శి శ్రీ కుల్ బదుసింగ్ లు నాయకత్వాన సుమారు 20మంది ప్రజాసోషలిస్టుపార్టీ కార్యకర్తలు నేడు న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరి నివాసంఎదుట ఎనిమిది గంటలసేపు ధర్నా జరిపారు

ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ ధర్నాను సాయంత్రం 5 గంటలకు విరమించారు.

28 నుండి బీహారు కాలేజీ టీచర్ల నిరవధిక సమ్మె

పాట్నా, ఏప్రిల్ 12 (యు ఎన్. ఐ)

బీహార్ లోని 4 వేల మంది కళాశాలల ఉపాధ్యాయులు తమ కోర్కెల సాధనకు ఈ నెల 28 నుండి నిరవధిక సమ్మె జరుపుతారు.

విశ్వవిద్యాలయాల కళాశాలల ఉపాధ్యాయుల వేతనాలకు అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల వేతనాలకు మధ్య తేడాను తొలగించాలని వీరు కోరుతున్నారు.

లూనార్ మాడ్యూల్‌తో విజయవంతంగా సంధానం

చంద్రమండలందిశగా 'అపోలో-13' పయనం

హ్యూస్టన్, ఏప్రిల్ 12 (ఎపి రాయిటర్)

ముగ్గురు అమెరికన్ వ్యోమగాములతో చంద్రమండలానికి వెడుతున్న "అపోలో-13" భారతి కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 2.42 గంటలకు భూమినుండి లక్షఖైలో మీటర్ల దూరంలో ప్రయాణం సాగిస్తున్నది.

నౌకలోఉన్నవారు ముగ్గురు ఆవేదనలో విశ్రాంతి తీసుకుంటూనా తమ ముగ్గురిలోఏవ్యక్తీ ఏకమైన మందులు తీసుకోలేదని నిశ్చింతకాలం వారంరోజుల్లో "అపోలో 13" కమాండర్ జేమ్స్ లొవెల్ భూమిమీది కంట్రోల్ కేంద్రం వారికి తెలిపారు.

భారతి కాలమానం ప్రకారం నేటి ఉదయం 10-30 గంటలకు "అపోలో-13" భూమికి సుమారు 96 వేలకిలో మీటర్ల దూరంలో, గంటకు తొమ్మిదివేల కిలోమీటర్ల వేగంతో పయనిస్తుండినది

చంద్రమండల యాత్రికులు ఆదివేలలో అంతరిక్ష వాతావరణం పాటలు తీసారు

రాకెట్ నుండి వేర్పాటు

"అపోలో-13" శాటర్న్ రాకెట్ నుండి విడిపోయి, భూమి కక్ష్యలో ప్రవేశించినది. రాకెట్ మూడవ పుట్టలో ఈ వేర్పాటే సంభవించినది.

శాటర్న్-నుండి విడిపోయిన వెంటనే ప్రధానయాత్రికులు జేమ్స్ లొవెల్, ఫ్రెడ్ హెయిస్ మంటార్యాత్రికులు ఉన్న తమ నౌకను ఒక చుట్టుత్రిప్పి

'ఇజ్రాయిల్‌తో యుద్ధం మినహా మార్గాంతరం లేదు'

ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రకటన

కైరో, ఏప్రిల్ 12 (రాయిటర్)

ఇజ్రాయిల్‌తో యుద్ధం మినహా మార్గాంతరంలేదని, ఈయుద్ధం తీవ్రరూపంలో ఎంతోకాలం సాగుతుందని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ "ప్రజలను యుద్ధానికి సన్నద్ధం చేసేందుకు" కొత్తగా పిలుపునిస్తూ "సాధారణ సమ్మె" ప్రకటన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

ఇజ్రాయిల్‌కు ఈజిప్టుకు మధ్య యుద్ధవిరమణ రేఖ ఒక వేళ ఎప్పుడైనా ఉండి ఉంటే అది ఈ నాడు పూర్తిగా అంతరించినదని ఆయన అన్నారు

అమెరికా ఇజ్రాయిల్‌ను రాజకీయంగాను, సైనికపరంగాను బలపరుస్తున్నందుకు ఆయన విమర్శించారు

స్వతంత్రపార్టీ నుండి సి. సి. దేశాయ్ బర్తరఫ్

గుత్త యాజమాన్య వర్గాల చర్యగా బహిష్కృతుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి ఐ)

పార్లమెంటుసభ్యుడు స్వతంత్రపార్టీ నాయకులలో ఒకరైన శ్రీ సి. సి. దేశాయ్ పార్టీనుండి తొలగించారు. పార్టీ కేంద్ర కార్యవర్గం నేడిక్కడ యాన్ని గైకొన్నది అయితే ఏకగ్రీవ నిర్ణయంకాదు.

నిర్ణయానికి అనుకూలంగా 17 మంది ఐదుగురు వ్యతిరేకంగా వోటు చేశారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్. మసానీ వోటుచేయలేదు. మరో ఇద్దరు కార్యవర్గ సభ్యులు తటస్థంగా ఉన్నారు

బాహాటంగా క్రమశిక్షణను ఉల్లంఘించడం, ప్రధాని ఇందిరా గాంధి నాయకత్వాన ఉన్న అధికార కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా తమపార్టీకి వ్యతిరేకమైన కార్యకలాపాలు జరపడం వంటి నేరాలను ఆరోపణలనై ఆయన పార్టీ నుండి బహిష్కరించారు.

ఈనిర్ణయం గుజరాతులోకొన్ని పరిణామాలకు దారితీయ వచ్చునని శ్రీ మసానీ అన్నారు.

గుజరాత్ కు చెందిన కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు బి. దయాభాయ్ పటేల్, కె ఆర్. అమీన్, హెచ్. ఎమ్ పటేల్ (ప్రభృతులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు.

బొంబాయి:-పార్టీనుండి, పార్లమెంటరీ గ్రూప్ నుండి తన బహిష్కరణకు స్వతంత్రపార్టీ కార్యవర్గనిర్ణయం గుత్త యాజమాన్యవర్గాలు, పెద్ద వ్యాపారస్తులు ప్రేరేపించినదన్నారు. అన్నియానికి గురి అయిన శ్రీ సి. సి దేశాయ్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

"పెట్టుబడిదారులు, గుత్త యాజమాన్యవర్గం, పెద్ద వ్యాపారస్తులు పార్టీ జాతీయ కార్యవర్గ నిర్ణయానికి కారకులనేది సుస్పష్టం."

భవిష్యత్తార్థిక్రమంపై గుజరాత్ పార్టీని సంప్రదించినట్లనని ఆయన అన్నారు

గుజరాత్ స్వతంత్రపార్టీ వర్గాల విప్పయం

అహమదాబాద్: గుజరాత్ విధాన సభలో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ జయదీప్‌సింహాజీ (స్వతంత్ర పార్టీ) శ్రీ సి. సి. దేశాయ్ బహిష్కరణపై వ్యాఖ్యానిస్తూ "జాతీయ కార్యవర్గ నిర్ణయం అత్యంత నిరుత్సాహకరంగా ఉన్నదని అన్నారు

గుజరాత్ లోని పార్టీ, శాసన సభ్యుల అభిమతాన్ని పార్టీ కేంద్ర కార్యవర్గం దృష్టిలోకి తీసుకోలేదని ఆయన అన్నారు.

గుజరాత్ మంత్రివర్గాన్ని వీలుదొరికినప్పుడు కూలదోయడానికి యత్నాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టంచేశారు.

పరిశ్రమల స్థాపనకై రాష్ట్రంలో 6 వేల ఎకరాల సేకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 12

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పోత్సాహాన్నిచే నిమిత్తంవివిధప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించడానికి పదు వేల నాలు వందల ఎకరాలను ఈవరకే ప్రత్యేకించారు ప్రభుత్వం మరొక ఆరు వేల ఎకరాల భూమి పరిశ్రమల కోసం కేటాయించనున్నది.

మేడిచల్ సమీపాన సారా నిల్వల పట్టివేత

హైదరాబాదు ఏప్రిల్ 12 (యు. ఎన్. ఐ)

తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి, విధాన పరిషత్తు సభ్యుడు శ్రీ ఎస్. వెంకటరామిరెడ్డికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో హైదరాబాదు నుండి 50 కి లో మీటర్ల దూరంలో ఒక పాకలో వివిధ రకాల సారాయిలతో ఉన్న 68 బారెల్సును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాదు జిల్లా పోలీసులు ఇచ్చిన సమాచారాన్నిబట్టి, ఆ పాకలో పెద్ద మొత్తాలలో సారాయి లభించగలదని పోలీసులకు సమాచారం అందగానే పోలీసులు దాడి జరిపి ఈ బారెల్సును పట్టుకున్నట్లు తెలుస్తున్నది. ఒక్కొక్క బారెలులో 45 గాలన్ల సారాయి ఉన్నది.

నిన్నరాత్రి ఈ దాడి జరిగింది. ఈ సారాయి మొత్తంధర 60 వేల రూపాయలకుపైగా ఉండగలదని అంచనా

ఈబారెళ్ళను బయటినుంచి తెచ్చారని, చక్కగా అన్నింటికీ పేళ్ళువేసి ఉన్నాయని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి సత్యనారాయణ రెడ్డి గారు ఎన్ ఐ విలేకరికి చెప్పారు. పదరు పొలం యజమాని విధాన పరిషత్తు సభ్యుడు శ్రీ వెంకటరామిరెడ్డిగారు తాము విరోధి వర్గాలవారి [illegible] అన్నారు.

ఎక్సయిజు అధికారుల సమక్షంలో ప్రస్తుతం నీళ్ళు వేసినతీసారాయిని పరీక్షచేస్తున్నారని శ్రీ సత్యనారాయణ రెడ్డి అన్నారు.

తనపొలంలో దాచిన సారాయి బారెల్సుతో తనకెట్టిసంబంధమూలేదని శ్రీ వెంకటరామిరెడ్డి యు ఎన్ ఐ విలేకరికి చెప్పారు. చాలాకాలం క్రితమే లూనా పొలాన్ని ఇతరులకు కౌలుకిచ్చానని వారే దాన్ని చూసుకుంటున్నారని శ్రీ వెంకటరామిరెడ్డి వివరించారు.

సోవియట్ ఉన్నత పదవులలో కొత్తగా ఇద్దరి నియామకం

మాస్కో, ఏప్రిల్ 12 (పిటిఐ)

సోవియట్ యూనియన్‌లో కేంద్ర ఉన్నత పదవులలో రెండు కొత్త నియామకాలు జరిగినట్లు నిన్న ప్రకటించారు

అక్టోబరులోజరిగిన సంవత్సరాంతపు సోవియట్ సమావేశాలు జరిగినట్లు పరిశీలకులు భావిస్తున్నారు

సోవియట్ లోఉన్న పొలిట్ బ్యూరోకు మాజీపట్టిదుడు ఎల్ బి. ఎఫ్ మోవ్‌ను సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల సంఘం ఉపాధ్యక్షుడుగా నియమించారు

1906లో కమ్యూనిస్టుపార్టీ 2 మహాసభ అనంతరం ఎఫ్ మోవ్‌ను పొలిట్ బ్యూరో నుండి తీసివేసారు.

టి. ఐ సోకోలోవ్‌ను కేంద్ర ప్రణాళికాసంఘ చైర్మన్ ఉపాధ్యక్షుడిగా నియమించారు

సోవియట్ మాజీ ప్రధాని కృశ్చేవ్ ప్రవేశపెట్టిన భూమి పథకంలో పాల్గొనడానికు విచ్చిన మినహాయింపులవల్ల ఆయన 1963లో కేంద్రంనుండి ఓరియుల్ లో పార్టీపనికి వెళ్ళారు.

అయితే ఎఫ్ మోవ్, సోకోలోవ్ ఇద్దరూకూడా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీలో సభ్యులుగా ఉన్నారు

కేంద్ర కార్యక్రమాలు తగ్గించి పట్టణం చేసేందుకు మరికొన్ని మార్పులు జరుగవచ్చునని దీనివల్ల విశదమవుతున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ ఇరువురి నియామకాలవల్ల అర్థిక రంగంపై పార్టీ అజమాయిషీ అధికం కావచ్చునని భావిస్తున్నారు.

పోస్టుకార్డు 20 పైసల యాత్ర

సూరత్, ఏప్రిల్ 12 (పిటిఐ)

1950 సెప్టెంబరు 15వ తేదీన బొంబాయిలో పోస్టు చేసిన పోస్టుకార్డు 1970 మార్చి 20వ తేదీన సూరత్‌కు చేరుకొన్నది. ఆ కార్డుపై బొంబాయి. అక్కడికి 207 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూరత్‌లో పోస్టు ప్రదేశాల పోస్టు ముద్రలుమాత్రమే ఉన్నాయి. అయితే కార్డు చేరడానికి 19 సంవత్సరాల ఆరు నెలల ఏడు రోజులు పట్టినది

కంబోడియాపై ఫ్రాన్స్ ప్రతిపాదనలపట్ల ఉథాంట్ సుముఖత

మనిలా ఏప్రిల్ 12 (యు పి ఐ)

1954 సంవత్సరంలోనూ 1962 సంవత్సరంలోనూ జెనీవాలో జరిగిన ఒప్పందాలకు లోబడి వ్యవహరిస్తేనే కాంబోడియాతోసహా ఆగ్నేయాసియాలోని ఏవివాదాన్నయినా పరిష్కరించగలమని విశ్వరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ అన్నారు. ఈ ప్రాంతాన్ని ఇతరుల జోక్యము, ప్రమేయాలకు అస్కారంలేని స్వతంత్ర తటస్థ మండలంగా రూపొందించడమే ఈ ఒప్పందాల లక్ష్యమని ఆయన వివరించారు.

వెనుకబడిన దేశాల అభివృద్ధికి పారిశ్రామిక విజ్ఞానం వినియోగం

డాక్టరు మహాలనబిస్ అభిప్రాయం

మనిలా, ఏప్రిల్ 12 (యు పి ఐ)

అభివృద్ధిరంగంలో నిమ్నమెట్టున్న దేశాలలో పైన్నుపై ఆధునికి పెంచడానికి పాఠశాలలలో పైన్నప్రాథమికపరిశ్రమ విధానాన్ని పునర్ వ్యవస్థీకరించాలని భారతీయ సైంటిస్టు డాక్టర్ పి సి మహాలనబిస్ సూచించారు.

డాక్టర్ మహాలనబిస్ ఇక్కడ ఆసియా అసెంబ్లీ రెండవరోజు సమావేశాన్ని ప్రారంభించారు. వెనుకబడిన దేశాలలో పారిశ్రామిక అభివృద్ధిని సాధించడానికి సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులను తేవాలని పైన్నపట్టణాలలో ఆధునికి పెంపొందింపచేయాలని మహాలనబిస్ కోరారు.

ఆసియా దేశాలలో వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, అనిజ సంపదలను అభివృద్ధి పరిచుకొనడానికి పైన్నను వినియోగించుకొనాలని అమెరికన్ భూతత్వవేత్త పీటర్ సి. బాడ్గే పేర్కొన్నారు.

రాబర్టు ఎఫ్ కాండ్లర్ వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధికి ప్రాతిపదికగా ఎనిచేయగలదని అన్నారు

దక్షిణ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 30 మందికి గాయాలు

బొంబాయి, ఏప్రిల్ 12 (పి టి ఐ)

ఢిల్లీ నుండి మద్రాస్ వెళ్ళుతున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్ అతివేగాత్రి పరీదాబాద్ వద్ద ఏదు వాగెనతో ఢీకొనడం వల్ల సుమారు ఏదు మంది ప్రయాణీకులుగాయపడినారు.

గాయపడిన వారిలో ఇద్దరిని ఢిల్లీ పరీదాబాద్ లలో ఆస్పత్రులందు చేర్చారు. మిగతా వారిని ప్రథమ చికిత్స అనంతరం ప్రయాణించడానికి అనుమతించారు.

ఈ ప్రమాదం వల్ల ఆరు గంటల వరకు దక్షిణ ఎక్స్‌ప్రెస్ ఆగవలసి వచ్చింది.

ఆహార ధాన్యాల జాతీయకరణకు వర్తకుల వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

ఆహారధాన్యాలతోకూడ వర్తకం చేపట్టాలని ఆలోచిస్తున్నందుకు ప్రభుత్వాన్ని ఆహారధాన్యాల వర్తకుల సంఘం ప్రతినిధులు నిశితంగా విమర్శించారు

ఆహారధాన్యాలవర్తక సంఘాలసమాఖ్య ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు పైవిధంగా విమర్శించారు. దేశం నలుమూలలనుండి వచ్చిన 20 వేల మంది ఆహారధాన్యాల వర్తకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గత డిసెంబర్‌లో బొంబాయిలో జరిగిన అధికార కాంగ్రెస్ మహాసభలలో ఆమోదించిన ఆర్థిక తీర్మానంలో ఆహారధాన్యాల వర్తకం చేపట్టాలన్న నిర్ణయం ఆధారంగా ప్రభుత్వం సంస్థించిన చర్యను విమర్శిస్తూ "రాజకీయ లక్ష్యాలు ప్రయోజనాల సాధనకోసం ఆర్థిక పరిస్థితులను విరుద్ధంగా" ఈ చర్యను గుర్తుకొస్తున్నారని నేడు జరిగిన సమావేశం ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. శాంతియుతంగా రాజ్యాంగబద్ధంగా తాము సాగించే కార్యకలాపాలు వాతి కూడా ప్రభుత్వం ఇదే విధంగా ఆహారధాన్యాల వర్తకరంగం చేపట్టదలచుకున్న పక్షంలో కోర్టుకెళ్ళి ఈ చర్యను సవాల్ చేయడానికి వెనుకాడబోము అని ఈ తీర్మానంలో హెచ్చరించారు.

ఆహారధాన్యాల వాణిజ్యాన్ని జాతీయం చేసేహక్కు ప్రభుత్వానికి లేదని పెక్కుమంది వర్తకులు వాదించారు పైవేటు వర్తకుల దగ్గరనుండి ఈ వాణిజ్యాన్ని స్వాధీనం చేసుకొని ఆహారధాన్యాల కార్పొరేషన్‌కు గానీ, సహకార సంఘాలకు గానీ అప్పగించడంవల్ల పైవేటు వర్తకుల ప్రాదమిక హక్కులకు భంగం కలుగుతుందని వారు వాదించారు.

బొంబాయి కాంగ్రెసు ఆర్థిక తీర్మానాన్ని ఈ సమావేశం నిశితంగా విమర్శించనది. ఈ తీర్మానంలో ఉదేశించిన చర్యలను గైకొనరాదని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరినది.

జనాభా పెరుగుదల, ప్రజల జీవన స్థాయి పెరుగుదలకు అనుగుణంగా ఉత్పత్తి పెంచడానికి చర్యలు గైకొనాలని ఈ విషయంలో ప్రభుత్వానికి తాము అన్ని విధాల సహకరిస్తామని ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో ప్రకటించారు.

అంతర్జాతీయ వాణిజ్య మండలి అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రామ్ అంతకు ముందు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, కంట్రోళ్ళను ఈ విధంగా పెంచుతూ పోతే చాలా ఇబ్బందులుగుతుందని అన్నారు దేశప్రజల సంక్షేమ సాధన లక్ష్యంగా ప్రైవేటు రంగం ప్రభుత్వరంగం మధ్య సమన్వయాన్ని మేలుకలయికనుసాధించడం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

దేశంలో వివిధ రంగాలలో విస్తృత అవకాశాలు కలవనీ, ప్రైవేటు రంగం ప్రభుత్వరంగం పరస్పర పడవలసిన అవసరం లేదనీ, ఉభయ రంగాలలో ఎంతైనా కృషి చేయడానికి ఎంతేని అవకాశాలు కలవని ఆయన అన్నారు.

బేకులులేని బస్సులను నడుపుతున్నారని కౌన్సిలరు ఆక్షేపణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 12

బ్రేకులు లేని బస్సులను నడుపుతూ మూలంగా అవి మార్గ మధ్యంలో ఆగిపోవడమో, ప్రమాదాలకు గురికావడమో జరుగుతున్నదని, ప్రయాణీకుల అమూల్యమైన కాలం వృధాఅవుతున్నదని ఈ విషయంలో ఆర్.టి.సి వారు తగినశ్రద్ధ తీసుకోవడంలేదని విమర్శిస్తూ మహబూబ్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎస్. బాలప్ప తన నిరసనను వ్యక్తం చేసారు.

కోయిలకొండ, నవాబ్‌పేట మధ్య నడిచే బస్సులలో కిటికీలు పరిగా లేవని అద్దాలు పగిలి పోయి ఉన్నాయనీ, బస్సులనిండా పరుకులు, చత్తా చదారం నిండియుంటుందని ఆయన పేర్కొన్నారు

ఆర్. టి. సి. అధికారులు ఇలాంటి బస్సులలో ప్రయాణంచేసి ప్రయాణీకుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించాలని వారి ఇబ్బందుల నివారణకై తగిన చర్యలు గైకొనాలని శ్రీ బాలప్ప అధికారులకు విజ్ఞప్తి చేసారు.

ఆంధ్ర-ఒరిస్సాల మధ్య సరిహద్దు వివాదాలు లేవు

కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రకటన

భువనేశ్వర్, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ ఒరిస్సాల మధ్య సరిహద్దు వివాదాలన్నవి శాశ్వతంగా పరిష్కారమైనవనీ, వానినితిరుగదోడే ప్రశ్న ఉత్పన్నం కాబోదని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వర్ రావు నేడు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఒరిస్సాల మధ్య సరిహద్దు వివాదాలను తిరిగి తోడటం వల్ల అనవసరంగా ఉద్రేకాలు పెరిగిపోయి రెండు రాష్ట్రాల మధ్య నెలకొని ఉన్న స్నేహ సంబంధాలు సామరస్యం దెబ్బతీటుందని శ్రీ రాజేశ్వరరావు అభిప్రాయపడినారు దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రాదమిక సమస్యలపై ప్రజలు తమ శక్తియు కృషిని కేంద్రీకరించాలని ఆయన కోరారు.

జాతివిచక్షణ పాటించే గవర్నరుపై రాజు 10వేలడాలరు జుర్తానా

టంపా, ఫ్లోరిడా ఏప్రిల్ 12 (ఏ ఎస్‌పి.)

పాఠశాలలో జాతి విచక్షణ తొలగింపు చటాలను ధిక్కరించిన నేరానికి గాను ఫ్లోరిడా గవర్నరు కాడెర్‌కు పైన రెండుఫెడరల్ కోర్టు న్యాయమూర్తి రోజుకు పదివేల డాలరు (7,50 000 రూపాయలు) జరిమానా విధించారు.

ఫెడరల్ చటాలను గవర్నరు గౌరవించనందుకూ ప్రతిరోజూ ఇంతజరిమానా మొత్తాన్ని ఆయన చెల్లించవలసి ఉండగలదని న్యాయమూర్తి జెమ్ క్రెంట్ మూన్ అన్నారు

ఈ వారం మొదటో కర్కేమూనచ్ కౌంటీలోని పాఠశాలలను అదుపులోకి తీసుకొని జాతివిచక్షణ తొలగింపు ఉత్తర్వును ధిక్కరించిన తిర్యాతి న్యాయమూర్తి ఈ తీర్పును ప్రకటించారు.

అలీన దేశాల శిఖరాగ్ర సభలమౌలిక సూత్రాలలో మార్పు ఉండదని భావన

దార్-ఎ-సలామ్, ఏప్రిల్ 12 (పిటిఐ)

అలీన దేశాల మూడవ శిఖరాగ్ర సభ సన్నాహక సమావేశం రేపుప్రారంభమవుతుంది.

కాంబోడియా ప్రతినిధి వర్గంగా, ఆదేశ నూతన ప్రభుత్వప్రతినిధివర్గాన్ని గుర్తించాలా? లేక పదవీచ్యుతుడైన ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ ప్రతినిధి వర్గాన్ని గుర్తించాలా? అనేవివాదం సమావేశం వాలా చిక్కు సమస్య నెదుర్కొనవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు

ఈ రెండు ప్రతినిధి వర్గాలూ నిన్న ఇక్కడకు చేరుకున్నాయి సిహనౌక్ ప్రతినిధి వర్గానికి కైరోలోనున్న కాంబోడియా రాయబారి నాయకత్వంవహిస్తున్నారు

కాంబోడియా సమస్యతో పాటు, దక్షిణ వియత్నాం విషయ ప్రభుత్వం పాలసీనా యుద్ధానికి సంఘటనల విషయంలోనూ కొన్నిగా లు గగ్గోలు చేసే తప్పు శిఖరాగ్ర సభ జరగకోటులేదు. మున్నగు ప్రధాన విషయాల గురించి ఈ సమావేశం చర్చించటానికి వీలు కాదని అనుకుంటున్నారు.

కైరోగ్రేడ్, కైరోలలో జరిగిన శిఖరాగ్ర సభలలో గైకొన్న నిర్ణయాలలో ఎలాటి మార్పు ఉండబోదని సైనిక కూటములతో సంబంధం ఉన్న దేశాలను పక్షిదేశాలుగా అనుమతించబోరని పరిశీలకులు భావిస్తున్నారు

పాకిస్తాన్‌ను పక్షత్రం కోసం జోర్డాన్, సౌదీ అరేబియా, సోమాలి, టునీషియా మున్నగు రాజ్యాలు కృషి స్వల్పవచ్చు. కాని దానివల్ల ప్రయోజనం ఉండదని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఈ సమావేశానికి పాకిస్తాన్‌నుఆహ్వానించాలని యెమెన్ దారీలి-సలామ్ (టాంజానియా రాజధాని)పై ఒత్తిడి తచ్చునని అయితే టాంజానియా ప్రభుత్వం అందుకు తిరస్కరించనదని తెలిసింది.

బస్తర్ మహారాజా ఆకస్మిక మృతి

జగదల్‌పూర్, మధ్యప్రదేశ్, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

బస్తర్ మహారాజు శ్రీ విజయచంద్ర భంజదేవ్ నేటి ఉదయం తన పడకగదిలో మృతిచెందినట్లు అయిన వయసు 26 సంవత్సరాలు.

శ్రీ భంజదేవ్ రాత్రి 2 గంటలకు ఉదయం 6 గంటలకు మధ్య మృతిచెందినట్లు డాక్టర్లు భావిస్తున్నారు అయితే మృతికి కారణం వారు వెంటనే వివరించలేక పోయారు.

శ్రీ భంజదేవ్ రాత్రి 2 గంటల వరకు కులాసాగానే ఉన్నారనీ, ఆపమయంలో అయిన తన పతిమణి మహారాణి హిలేంద్ర కుమారితో మాటాడాలని రాజభవనం వర్గాలవల్ల తెలిసింది.

ఆతరువాత ఆయన నిద్రపోయేందుకు వెళ్ళారు నేటిఉదయం పనివారు ఆయనను నిద్రలేపేందుకు వెళ్ళినపుడు ఆయన ఉలుకక పలుకక అలా గే ఉన్నారు ఆయన అప్పటికే మృతి చెందారు.

బస్తర్ రాజభవనంలో ఇలాటి దురదృష్టకర సంఘటన జరగటం ఇటీవలి కాలంలో ఇది రెండవసారి.

1966 మార్చి 25న ప్రస్తుత మహారాజా అగ్రజుడు మహారాజా ప్రవీణ చంద్ర భంజదేవ్ 11మంది అదివాసులు పోలీసుకాల్పులలో మృతిచెందారు

శ్రీ విజయచంద్ర భంజదేవ్ 1934 మార్చి 26న జన్మించారు. 1961లో శ్రీ ప్రవీణచంద్ర భంజదేవ్‌ని సింహాసనం నుండి తొలగించినపిమ్మట శ్రీ విజయచంద్ర భంజదేవ్ బస్తర్ మహారాజా అయ్యారు.

1966లో ఆయనకు పక్షవాతం వచ్చింది. అయితే తరువాత ఆయనకు సంతతి చేకూరింది. గత రెండు సంవత్సరాలుగా ఆయన ఆరోగ్యంగా ఉన్నారు.

శ్రీ విజయచంద్రభంజదేవ్‌కు భార్య, ముగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు మహారాజకుమార్ భరతచంద్ర (15) సయ్‌లలో మేనమామల రాజభవనంలో ఉన్నారు. తండ్రిమరణవార్తను ఆయనకు తంతిద్వారా తెలియపరచారు.

వేరేరు సీనియారిటీ లిస్టుల ప్రతిపాదనకు లక్ష్మణ్ వ్యతిరేకత

హైదరాబాదు, ఏప్రిల్ 12

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగులకు వేరేరుగా సీనియారిటీ జాబితాలను తయారు చేయాలనే ప్రతిపాదనను తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ వ్యతిరేకించారు.

ఈ విధంగా రెండు జాబితాలను తయారుచేయడంవల్ల ఆంధ్ర ప్రాంతం వారికే ఎక్కువ లాభం జరుగుతుందని ఆయన తమ పటనలో పేర్కొన్నారు.

తెలంగాణా ఉద్యోగులకు న్యాయం జరిగాలంటే ప్రత్యేక రాష్ట్రం ఒక్కటే పరిష్కారమార్గమని ఆయన వివరించారు ఆంధ్ర ఉద్యోగులకు కూడా పదోన్నతులు వల మేలు జరగవలదని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

వేలంలో 2 లక్షలకు కారు అమ్మకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్ ఐ)

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ వారు నిన్న జప్తుకారును వేలంవేయగా రెండు లక్షల పదిహేనువేలరూపాయలు లభించాయి.

ఒక్కకారును అమ్మకం చేయగలంలో ఇంత పెద్ద మొత్తం ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌కు రావడం ఇదే మొదటి సారి.

16 మంది వేలం పాటలో పాల్గొన్నారు.

వేలంలో తిక్కువ పాడిన మొత్తమే ఒక లక్షా ఇరవై రెండువేల అయిదు వందలు.

ఈ ఏయిర్ కండిషను కారుకు పవర్ స్టీరింగ్ పవర్ బ్రేకులు నాలుగు తలుపులు ఉన్నాయి.

వేలంవేసినవారు కొనుగోలు చేసిన వ్యక్తిని గుర్తు పట్టడానికి నిరాకరించారు.

ఆర్థికాభ్యున్నతి సదస్సులో భారతీయ అధికారి

లండన్, ఏప్రిల్ 12

ఆర్థికాభ్యున్నతికి పనరులు, నిదులు అనే అంశంగురించి బిటన్‌లో ఏటేటా అయిదువారాలపాటుజరిగిన సదస్సులో పాల్గొన్న 35 గురు విదేశీ అధ్యయనకారులలో ఒక భారతీయ అధికారి ఉన్నారు. వారి పేరు- పనులు, గృహపతి, పట్టణాభివృద్ధిశాఖ డెప్యూటీ సెక్రటరీ శ్రీ ఎమ్. భట్టాచార్య.

వివిధ దేశాలలో అమలుజరుగుతున్న అభ్యున్నతి ప్రణాళికలను సింహావలోకనం చేశారు ఈ సదస్సులో. బ్రయ్‌టన్, సస్కెక్స్ విశ్వవిద్యాలయం తాలూకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ యేర్పాటు చేసింది సదస్సును.

బ్రిటన్ సాంకేతిక మంత్రిత్వశాఖనూ బజారాశాఖనూ, సేవల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ అండ్ ఇకనామిక్ రిసెర్చ్ అనేవాటినీ యీ అభ్యర్థులు దీనాచారు వారి గౌరవార్థం విదేశీఅభ్యున్నతిశాఖ మంత్రి శ్రీమతి జుడిత్ హార్ట్ విందు చేశారు.

ప్రీవీ పర్సులరద్దు సమస్యపై గిరికి వాజ్‌పేయి లేఖ

సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్ ఐ)

ప్రీవీ పర్సుల రద్దుకు పార్లమెంటులో చేసిన ప్రతిపాదనలు ఈ అంశంపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరడం మంచిదని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి జనసంఘ అధ్యక్షులు శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ కోరారు. అయన ఈ సంబంధంగా రాష్ట్రపతికి ఒక లేఖ వ్రాశారు

ప్రీవీ పర్సుల రద్దు విషయమై ఎట్ కాపవాన్ని చేసినా రాజ్యాంగపరంగా న్యాయపరంగాను కొంత అంశాలు ఉన్నవి కనుకనాయని శ్రీ వాజ్‌పాయ్ ఈ లేఖలో కోరారు

ప్రీవీపర్సుల రద్దును న్యాయసమ్మతం చేయడానికై ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించదలచినట్లున్నదని ఈ విధంగా రాజ్యాంగాన్ని సవరించడం కూడా సక్రమం కాదనీ సుప్రీంకోర్టుకొట్టివేయవచ్చునని శ్రీ వాజ్‌పాయ్ అభిప్రాయపడినారు

సోవియెట్ స్కూలర్ షిప్‌లు

మాస్కో ప్రతిపాదనకు భారత ప్రభుత్వ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్ ఐ)

మాస్కోలోని లుమంబా విశ్వవిద్యాయంలో భారతీయ విద్యార్థులు అధ్యయనం చేయడానికి ప్రభుత్వేతర సంస్థద్వారా ఎక్కువ ఉపకార వేతనాలను ఇవ్వడానికి సోవియెట్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను భారత ప్రభుత్వం నిరాకరించింది

శ్రీ జ్యోతిర్మయి బాసు (మార్క్సిస్టు) నిన్న లోక్‌సభలో కేటిన ప్రశ్నకు విద్యాశాఖ ఉపమంత్రిణి శ్రీమతి జహనారా జైపాల్‌సింగ్ సమాధానమిస్తూ 1968 69 సంవత్సరం నుండి మూడు సంవత్సరాల వరకు ఇండియా సోవియెట్ సాంస్కృతిక సంఘం ద్వారా భారతీయ విద్యార్థులకు సోవియెట్ స్కాలర్ షిప్‌లను కొన్నిటినిమాత్రం ఇవ్వడానికి అంగీకరించిందని తెలిపారు. ఈ పథకం ఇచ్చే స్కాలర్ షిప్‌లు 6916కు పెంచడానికి సోవియెట్ ప్రభుత్వం ప్రతిపాదన చేయగా దానిని భారత ప్రభుత్వం ఆమోదించలేదు.

ఎన్నికలలో కులాలు వహిస్తున్న దుష్పాత్ర

మధ్యంతర ఎన్నికలమీద ఎన్నికల కమీషను నివేదికలో ప్రస్తావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి టి ఐ)

కులతత్వం దాని ఆనేక వికృతి రూపాలూ ఎన్నికలలో ప్రాశస్త్యత పాత్రను సంపూర్ణంగా నిర్వహించాయి బలీయమైన ఉన్నతి కులాలవారు తమ కన్న బలహీనులైన తక్కిన కులంవారని, ఓటరులందరికీ ఓటు వేయాలని బెదిరింపడంవంటి ఘోరాలు అనేకం జరిగాయి

1968 69 సంవత్సరంలో దేశ శాంతి జరిగిన మధ్యంతరి ఎన్నికలగురించి ఎన్నికల కమీషను సమర్పించిన నివేదికలో, యీ అంశం నిలడయింది.

ఈ కులతత్వ కళాచాన్ని రాజకీయ, ఆర్థిక, సాంఘిక, పరపాలనా సంబంధచట సంబంధ సాయిలలో సాహసోపేతంగా, ముఖాముఖి ఎదిరించి, వాశనం చేయవలసిన ఆవశ్యకతను నివేదిక నొక్కి చెప్పింది.

ఎన్నికలకు సంబంధించినంతవరకు నిర్మూలించవలసిన మరొక దురాచారం ధనరాసుల పాత్ర డబ్బుసంచుల్ని కుమ్మరించి ఓటర్లకు లంచాలిచ్చే పద్ధతి. దానితో ఇక కూడా అనేకమైన దరాచారాలు, అవినీతి చర్యలకు ధనవంతులైన అభ్యర్థులు పాల్పడుతున్నారు. రాజకీయాలలో డబ్బు సంచుల దుష్ప్రభావాన్ని తక్కువ అంచనా వేయడంగానీ, నిరాకరించడంగాని అసంభవం.

"రాజకీయాలపై డబ్బు ప్రభావం యొక్క తీవ్ర ప్రమాదాలను గురించి హెచ్చరించడానికి కమీషను తమ నివేదికలో విశేషప్రాముఖ్యతనిచ్చి అన్ని దిశల వ్యక్తీకరణను ప్రస్తావించారు. "సంతోషకరమైన అంశమేమంటే ఆస్తి అనేది ఉన్నతస్థాయిలాలంచాలుఇచ్చి పదవులు పొందడానికి ధనవంతులు సదానిద్ధంగా ఉంటారు. మిగతా వారు ధనవంతులుగాని పేదలుగాని, లంచాలు పుచ్చుకుని చెడిపోవడానికి సిద్ధంగా ఉంటారు: డబ్బుపట్ల ఆసక్తి అనేది అన్ని చెడులకు మూలం. ప్రజాస్వామ్యానికిగడ్డుకాలాన్ని దోహదపూరితమైన క్రూరమైన ప్రమాదం మరొకటి ఉండదు."

దేశంలోని అనేక భాగాలలో ఈనాటికీ కులతత్వం అనేక వికృతరూపాలలో విజృంభిస్తూ ఉన్నదని నివేదికలో పేర్కొన్నారు. ధనవంతులైన అగ్రకులాలవారు, పేదలైనచిన్న కులాలవారికన్నా సంఖ్యలో ఎక్కువ మందిఉన్న పరగణాలలో చిన్నకులాల వారిమీద ఒత్తిడితేవడం, పేదకులాల వారికి ఇష్టమైన అభ్యర్థికి ఓటువేయించకోవడం, పలితరిగా అవుతున్నది. ఒకవేళ తానికి, బెదిరింపులకూ లొంగక పేదలైన చిన్నకులాలవారు పేదలాలవారు చెప్పిన అభ్యర్థికి ఓటువేయకపోయినట్లయితే చిన్న కులాల వారిని ఆర్థికంగా బహిష్కరణ తిస్కరణ ఆర్థికబహిష్కరణఅంటే ఆకలి, పస్తులు అనాలు. చివరికి చిన్న కులాలవారు పూర్తిగా బలైపోవడం.

ఇలాంటి పరిస్థితిలో హరిజనుల తిరిగి తిరిగి బలహీనవర్గాలవారుచెందిన కులాలవారు, బలవంతులు, ఆర్థికంగా శక్తివంతులైన కులాలవారి ఇష్టాలను వ్యతిరేకంగా నడవడం అసాధ్యం ఇదేలా పుండగా ఆర్థికంగా బలహీనులైన శక్తివంతమైన కులానికి సంబంధించిన వ్యక్తి ఎన్నికలలో అభ్యర్థిగా ఉన్నటయితే అతనికి ప్రతిష్ఠ, పలుకుబడి ఉండి సానికి జనాభావాదాన్ని ఆకర్షించగలిగి ఉంటాడు బలహీన వర్గాలవారు ఎవరికైనా అన్యాయం జరిగినట్లయితే ఆర్థికంగా ఆకర్షణ కలిగిన వారికి పెంచుకోవడం అనేక అధారాలతిమేకాక అసంభవంకూడాను

అగ్ర కులాలవారు, బలహీనమైన కులాలవారిమీద ఒత్తిడి చేయడం వారిని బలవంతపెట్టడం బెదిరించడం లాంటి చర్యలను పోలింగు కేంద్రాల మాత్రం పెద ఎతున పోలీసు బందోబస్తు జరిపడం ద్వారా సహకారం అయినా అరికట్టడం సాధ్యంకాదని నివేదిక పేర్కొన్నది.

ఎన్నికలు న్యాయంగా నిష్పక్షపాతంగా పవిత్రంగా జరగాలని ప్రజాస్వామ్యకులు నిజంగా ఆకాంక్షించినట్లయితే రాజకీయ నాయకులందరూ దేశంలోని అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులూ ఈసమస్యతో సంబంధంవున్న పెదలందరూ కలసి ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి సమర్థమైన కార్యక్రమాన్నిరూపొందించడంకుని సంపూర్ణంగా కృషి చేయవలసి ఉంటుందని కమీషను హెచ్చరించింది.

కులతత్వానికి వ్యతిరేకంగా పైతం ఆరోగ్యవంతమైన బలీయమైన ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంతో బాటు ఒత్తిడి బలవంతం, బెదరింపులు నిరితిరి చిక్కులవల కలుగుబోయే సమాదాలను గురించికూడా హెచ్చరించవలసి ఉంటుందని నివేదిక అభిప్రాయపడింది

కులతత్వపు గాలాపోకలను డిపోట్టడానికి ఎన్నికల కమీషను తనవంతు పాత్రను నిర్వహించడం సంచార పోలింగు కేంద్రాలను ప్రారంభించడం ద్వారా నిర్వహిస్తున్నది.

గ్రామాలలో బలహీనులైన చిన్న కులాలవారు ఎక్కువగా నివసిస్తున్న బస్తీలలో వారికోసం ప్రత్యేక పోలింగు కేంద్రాలను స్థాపించ వలసిన ఆవశ్యకత కూడా బుజ్జువేంది

నిరుపేదలైన ఓటర్లకు లంచాలు ఇవ్వడానికి అభ్యర్థులు పెద పెద మొత్తాలను ఖర్చు చేసినట్లు కమీషనుకు ఫిర్యాదులు అందాయి.

ఇందుకు సంబంధించి సవరణ చట్టంలో నిబంధన వలసిన తీరు చేయడం. అవినీతి అక్రమాలకు పాల్పడినవారిని నిరోధించే విధంగా వివరించడంయొక్క అవశ్యకతను అనేకసార్లు, కేవలం నిబంధనల ద్వారా మాత్రమే ఈ దురాచారం పరూ అవజరుగుతుందనే నిశ్చితంగా ప్రజాభిప్రాయాన్ని రూపొందించవలసిన అవశ్యకత కూడా ఎంతో ఉన్నదని అయం అన్నారు.

రైల్వేలకు మూడవ తరంగతివల్ల యేటా 45 కోట్ల నష్టం

కలకత్తా, ఏప్రిల్ 12 (పి టి ఐ)

మూడవ తరంగతి ప్రయాణికుల మూలంగా రైల్వేలకు యేటా 45 కోట్ల రూపాయల నష్టం వస్తున్నదని, పెద్దవారలలో "సబర్బన్ సర్వీసులు"వల్ల యేటా ఎనిమిదిన్నరకోట్ల నష్టంవస్తున్నదనీ రైల్వే మంత్రి శ్రీ నందా నిన్న ఇక్కడ చెప్పారు.

"సోషలిస్టు" సిద్ధాంతాల ప్రకారం రైల్వేలను నడుపుతుండటం వల్ల పాలక వ్యవస్థ ఈ మాత్రం నష్టాన్ని భరించవలసి వస్తుందని శ్రీ నందా వివరించారు.

మూడవ తరగతి ప్రయాణికులకు సౌకర్యాలను పెంచకుండా టిక్కెట్ల ధరలను పెంచడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

ఈ ఆరవ సంవత్సరాంతంలోగా కలకత్తా భూగర్భ రైల్వే నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు శ్రీ నందా వెల్లడించారు.

12 మైళ్ళ పొడవు ఉండే ఈ భూగర్భ రైల్వే నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

యర్రగుంటలో జీవకారుణ్య ప్రచారం

కడప, ఏప్రిల్ 12

కడపజిల్లా రామలాపురం తాలూకా యర్రగుంటలో యిటీవల సదురు సుజనా సమితి మహిళా అధ్యక్ష శ్రీ పర్వేశ్వరస్వాముల ఆధ్వర్యాన జరిగింది ఉదయం 18 అధ్యాయాల గీతాపారాయణ జరిగింది. శ్రీ స్వాములవారు ప్రసంగిస్తూ మూగ గోవులను చంపిన పాపంకంటే దేహమే తానైనకొనుట గొప్ప పాపమని చెప్పారు. శ్రీ ఏ దక్షిణమూర్తి శ్రీ డాకర్ సంజీవరాయశర్మ శ్రీ పిలారాముకృష్ణ ప్రసంగించారు ఆశ్రమ మేనేజరు శ్రీ ధ్రువ యోగస్వామి వందన సమర్పణచేశారు

ఉత్తరప్రదేశ్‌లో నోటి కేన్సర్ వ్యాధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 యు.ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్‌లోని మేన్‌పూరి జిల్లాలో నోట్లలోనూ గొంతులోనూ కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నవారి సంఖ్య ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకన్నా అధికంగా ఉన్నదని ఇటీవల జరిపిన పరిశోధనల వల్ల వ్యక్తమవుతున్నది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సహాయంతో ఆగ్రాలోని ఎస్.ఎన్ వైద్యకళాశాల జరిపిన పరిశోధనల ఈ జిల్లాలో లక్ష మందిలో 21 కి నోటి కేన్సర్ ఉన్నదని స్పష్టమైంది ఈ ప్రాంతం ప్రజలు పొగాకును ఎక్కువగా నమిలి తింటారు ఇతరులకన్నా పొగాకు తినేవారికి నోటిలో కేన్సర్ వచ్చే అవకాశాలు ఎనిమిదిరెట్లు అధికంగా ఉన్నాయట.

మంచుగడ్డలు పడినా చెక్కుచెదరనికన్‌కార్డు జెట్ ఇంజన్‌లు

లండన్, ఏప్రిల్ 12

ఒక అడుగు పొడవు మంచుగడ్డలూ 10 పౌన్ల మంచుగడ్డలను లాంచులకు పంపించినా కన్‌కార్డు జెట్ ఇంజన్‌లకు చెరుపేమీ జరగలేదు.

బయలు దేరేటప్పుడూ, చలిగాలిలో కంటికి దగ్గేప్పుడూ కన్‌కార్డు విమానం ఎదుర్కొనవలసిన పరిస్థితుల నిమిత్తం రోల్స్ రాయిస్ లిమిటెడ్ తయారు చేసిన ఇంజన్ విభాగంలో స్పష్టంచి ఈ పరీక్షలు జరిపారు.

మంచుగడ్డలకు మాత్రమేకాక పక్షుల తాకిడికి కూడా కన్‌కార్డు సూపర్‌సానిక్ జెట్ విమానంలోని టర్బయిన్ బ్లేడులు తట్టుకొనవలసి ఉంటుంది ఇంతవరకూ జరిగిన పరీక్షలు జయప్రదమయినవని రోల్స్ రాయిస్ సంస్థ ప్రకటించింది. ఇంజన్‌కు చెరుపేమీ జరగలేదు.

నగరంలో నిషేధాజ్ఞలు పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 12

నగర పోలీసు కమిషనర్ హైదరాబాదు, సికింద్రాబాద్ జంటనగరాలలో పబ్లిక్ సమావేశాలు ఊరేగింపులపై ఆయుధాలు ధరించి తిరగడంపైన అమలులో ఉన్న నిషేధాజ్ఞలను 13వ తేదీ నుండి 19 వరకు విస్తరించారు.

జూన్‌లో రాష్ట్రపతి జెనీవా సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు ఎన్ ఐ)

రాష్ట్రపతి వి. వి. గిరి వచ్చే జూన్ నెల మొదటి వారంలో జెనీవా సందర్శిస్తారు జెనీవాలో జరగనున్న అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐ ఎల్.ఒ.) మహాసభలో ప్రసంగిస్తారు.

కార్పొరేషన్‌స్థానే స్పెషలాఫీసరును నియమించే సూచన

ప్రభుత్వం ఆర్డినెన్సు విధించవచ్చునని న్యాయ శాస్త్రవేత్తల అభిప్రాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు, ఏప్రిల్ 12

నగర మునిసిపల్ కార్పొరేషన్‌కు కాబోయే ప్రభుత్వానికి మధ్యంతర సాధుత్వానికి ఆస్కారం లేని స్థితికి చేరుకున్నది. ప్రభుత్వం నగర కార్పొరేషన్ రద్దుచేసి ఒక స్పెషల్ ఆఫీసరును నియమించవచ్చునని మునిసిపల్ వర్గాలలో విదంతులు వ్యాపించాయి.

ఎన్నికైన సంస్థను ప్రభుత్వ ఉత్తర్వుద్వారా రద్దుచేయడానికి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం కింద అవకాశంలేదు.

ఒకవేళ మునిసిపాలిటీలనుమాత్రమే ఆ విధంగా రద్దుచేయడానికి వీలున్నది.

అయితే ఆర్డినెన్సుద్వారా ప్రభుత్వం ఎప్పుడైనా కార్పొరేషన్‌ను రద్దుచేసే అధికారాన్ని పొందవచ్చునని న్యాయశాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వంముందర ఇప్పుడు రెండు మార్గాలున్నాయి. కార్పొరేషన్ మనుగడ చేయడం ఒకటి. లేదా ప్రస్తుత కార్పొరేషన్ పదవీకాలపరిమితి పూర్తిఅయిన తర్వాత కొత్తఎన్నికలు జరపించేవరకు కార్పొరేషన్ విధులను నిర్వర్తించడానికి ఒక స్పెషలాఫీసరును నియమించడం మరొకటి.

ఈ రెండు పనులలో ఏదిచేసినా ఆర్డినెన్సు జారీచేయవలసిందే

కార్పొరేషన్‌ను రద్దు చేయడానికి షోకాజ్ నోటీసు ఇవ్వడం, తర్వాత తదుపరి చర్యలు తీసుకోవడం ఇదంతా లేకుండా ఉండాలంటే రెండో మార్గమే ఉత్తమమని న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయం.

అధికారులు ఈ విషయంలో మౌనం వహిస్తున్నప్పటికీ అత్యున్నతస్థాయిలో సమస్యసాకల్యంగా పరిశీలించి ఏర్పడగల పరిణామాలను కూడా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

ప్రస్తుత కార్పొరేషన్ పదవీకాలపరిమితి వచ్చేజూన్‌లో ముగుస్తున్నది

ఎన్నికలు జరిపించడానికి గాను కార్పొరేషన్ అధికారులు సన్నాహాలు సాగిస్తున్నప్పటికీ చతురంవత్సరం ఎన్నికలు జరుపవలసి వచ్చిన పరిస్థితి తలెత్తుకూడా అట్లేఉన్నది.

అసలు ప్రస్తుతకార్పొరేషన్ పదవీకాలపరిమితి 1968 జూన్‌తోనే పూర్తికావలసింది. కాని అప్పటికి వార్డులవిభజన పూర్తికాలేదు. గత సంవత్సరం కార్పొరేషన్ అస్తిత్వం వ్యవహారాన్ని కొలిక్కి చేయడానికి పదవీకాలపరిమితిని మరొక ఏడాదికాలం పొడిగించారు. ఇప్పుడు పదవీకాలపరిమితిని మరొక ఏడాదికాలం పొడిగించడానికి వీలేదు.

గత ఆగస్టు మాసంలో మేయరు పదవికి జరిగిన ఎన్నికలలో ప్రత్యేక తెలంగాణావాదుల విజయంసాధించినప్పటి నుండి ప్రభుత్వానికి కార్పొరేషనుకూ మధ్యమర్షణ జరుగుతూనే వుంటుంది. పౌరసమస్యలలో రాజకీయాల ప్రసక్తి ఉండరాదని ఉభయ పక్షాలవారు అంటున్నారు. కాని తెలంగాణా ఉద్యమ వ్యతిరేకుల స్మారకచిహ్నాలనిర్మాణం విషయంలో ప్రభుత్వానికీ ఉత్తర్వులు జారీచేయడం కార్పొరేషన్ ప్రభుత్వ ఉత్తర్వులను లెక్కచేయకుండా పునాదివేసే కార్యక్రమంతో మొదలు కావడంతో మధ్యమర్షణ తీవ్రస్థాయికి చేరుకున్నది అప్పటి నుండి ప్రభుత్వానికి కార్పొరేషనుకూ మధ్య కోటేరులు పంజాయిషీలు, సమాధానాలు సాగుతూనే ఉన్నాయి.

ఈ మధ్యమర్షణవల్ల కార్పొరేషన్ కార్మికులకు చాలాఇబ్బంది కలిగింది. ప్రత్యేక పనులలోపం ప్రభుత్వం కార్పొరేషన్‌కు 40 లక్షలు గ్రాంటుగా ఇస్తే ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వవలసిన పనులలోపం మాకు తమే గ్రాంటును వినియోగించాలని కాపీంచరాదని కార్పొరేషన్ నిర్ణయించింది. కార్పొరేషన్ స్వంత నిధులతో చేయలేని తక్షణపనులకోసం ప్రత్యేకించి ఈ గ్రాంటును మంజూరుచేసినట్లు ప్రభుత్వం చెప్పుచున్నది.

28, 29 తేదీలలో కృష్ణా, ఒంగోలుజిల్లాల రాజకీయ మహాసభలు

హైదరాబాద్, ఏప్రిల్ 12 (పి.టి.ఐ.)

ఈ నెల 28 29 తేదీలలో గుడివాడ మార్కాపురంలో జరగనున్న కృష్ణా, ఒంగోలు జిల్లాల రాజకీయ మహాసభలలో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు శ్రీ యస్. నిజలింగప్ప (కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సి.బి. గుప్త నీలం సంజీవరెడ్డి శ్రీమతి తారకేశ్వరి సిన్హా పాల్గొంటారని, ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ నిన్న ప్రకటించింది కాంగ్రెస్ నాయకులు 29న మార్కాపురం నుండి గుడివాడను వెళ్ళుతూ త్రోవలో గుంటూరులో అగి అక్కడ జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారని ప్రకటనలో తెలిపింది.

యూరీగగారిన్ పేరిట మ్యూజియం

స్మోలెన్స్క్, ఏప్రిల్ 12 (టాస్)

ప్రపంచమ అంతరిక్ష యాత్రికుడు యూరీ గగారిన్ స్మారక మ్యూజియము ఆయన పుట్టిన నగరంలో, ఆయన తన చిన్నతనము ప్రథమయౌవనమూ గడపిన యిటలో నెలకొల్పబడింది. ఆ పటణానికి కూడా గగారిన్ పేరు పెట్టబడింది. ఆయనతల్లిదండ్రులు సోదరి సోదరులు. భార్య, పిల్లలు పైలట్ కాస్మొనాట్ ఘెర్మన్ తితోవ్‌లు మ్యూజియమ్ చూసిన ప్రథములు, అక్కడ ప్రదర్శింపబడిన వస్తువులలో 1961ఏప్రిల్ 12న అంతరిక్ష ప్రయాణం చేసిన "వోస్టాక్" నౌకలోని వస్తువులు ప్రముఖంగా ప్రదర్శింపబడినాయి.

పార్వతీపురంలో హరిజన కాంగ్రెస్ సభ

శ్రీకాకుళం, ఏప్రిల్ 12

రామన్న హరిజన కాంగ్రెస్ వల్లభ మహాసభ ఈ నెల 14న లేపేమధ్యాహ్నం 3 గంటలకు పార్వతీపురం ఆదిజనులు రింగ్‌స్థలంలో శ్రీ హోతుల గున్నయ్య అధ్యక్షతన జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభను ప్రారంభిస్తారు.

జగ్గాచలంలో శ్రీరామనవమి ఉత్సవాలకు సన్నాహాలు

(ఆంధ్రభూమి విశేషం)
భద్రాచలం ఏప్రిల్ 12

ఖమ్మంజిల్లా ఉత్సవాలకమిటీయిటీల సమావేశమై భద్రాచలంలో జరుగనున్న శ్రీరామనవమి మహోత్సవసందర్భంలో వచ్చే యాత్రికుల సౌకర్యార్థం అనేక ఏర్పాట్లు చేసేందుకు నిర్ణయాన్ని తీసుకున్నది ఖమ్మంజిలా కలెక్టరు శ్రీ ప్రేమరాజ్ బహదూర్ అధ్యక్షతన యీ సమావేశం జరగింది శ్రీ సీతారామచంద్రస్వామి ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ యస్. ఎతిరాజారావు తదితరజిల్లా అధికారులు అనధికారులుహాజరైనారు.

దేవస్థానం ట్రస్టుబోర్డు తిరిపుడు శ్రీరామనవమి ఉత్సవాలను అతివైభవంగా జరుపుటకు నిర్ణయించినట్లు అధ్యక్షుడు శ్రీ ఎతిరాజారావు తెలియజేసారు.

ఇంతకు ముందే సాంప్రదాయంగా వస్తూయున్న ప్రకారం కల్యాణమంటపం చుట్టు యాత్రికులు కూర్చొని కల్యాణమంటపంలో జరుపబోవు కల్యాణాన్ని తిలకించుటకు, సుమారు లక్షమంది యాత్రికులు పట్టే పెద పందిరి నిర్మాణం చురుకుగా జరుగుతూంది.

ఆరోగ్య వైద్యశాఖలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణారావు గారి ఆధ్వర్యాన డాక్టర్ ఆంజనేయశర్మ జిల్లా కుటుంబ నియంత్రణ అధికారి, తదితర డాక్టరు సహాయంతో టెంటులు, పారిశుధ్యత కార్యక్రమాలు మందులు, మొదలైన కార్యక్రమాలు కొనసాగుచున్నవి

సానిటరీ డిప్యూటీ సూపర్వైజరు శ్రీ రామన్, పర్కిల్ యిన్‌స్పెక్టర్ శ్రీ మాధవరావు సహకారంతో బందోబస్తులు అండ్ ఆర్డర్ కార్యక్రమాలను చురుకుగా జరిపించుతూయున్నారు.

ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్పొరేషన్ వారు, కొత్తగూడెం డిపో మేనేజరు శ్రీ దేవరాజన్ ఆధ్వర్యాన అనేక కొత్త బస్సులను నడిపి యాత్రికుల రవాణాసౌకర్యాలను జరిపించుచున్నారు

యాత్రికులకు విశ్రాంతిని కల్పించే అనేకమైన కార్యక్రమాలు అనగా బ్యారికేడులు, హరికథలు పాటకచేరీలు, భక్తి సాంస్కృతికాలు జరిపించుటకు కమిటీవారు నిశ్చయించారు.

శ్రీయుతులు యస్. ఎతిరాజారావు, స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ వై. సీతారామమూర్తి జరిపజరుగుతూయున్న సౌకర్య కార్యక్రమాలను తెలియచేస్తూ యున్నారు.

నిజామాబాద్‌లో యువజన సంఘం సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)
నిజామాబాద్, ఏప్రిల్ 12

నిజామాబాద్ జిల్లా యువజన సంఘం సభ్యుల విద్యార్థి కార్యకర్తల సమావేశం ఇటీవల జరిగింది.

25 గ్రామాలకు చెందిన సుమారు 130 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

మార్క్సిస్టులెనిస్టు జిల్లా కార్యదర్శి సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు శ్రీయుతులు పి. ప్రకాశరావు, కిష్టయ్య, పీరయ్య, అప్పారావు తదితరులు ప్రసంగించారు.

ఆ తరువాత ఈ దిగువవారు కార్యనిర్వహణ బృందసభ్యులుగా ఎన్నికైనారు.

అధ్యక్షుడు శ్రీ ఎస్. రామస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ దేవదానం, శ్రీ పి గంగారాం, ప్రధాన కార్యదర్శి శ్రీ కె ప్రభాకర్, సహాయ కార్యదర్శి శ్రీ కె. జగార్థన్.

తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలకు సోమాలియా నిర్ణయం

మొగదీషు, ఏప్రిల్ 12

తూర్పుజర్మనీని సోమాలియా గుర్తించినది.

ఇరుదేశాల మధ్య రాయబారుల స్థాయిలో దౌత్య సంబంధాలను నెలకొల్పనున్నట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఇందిర ప్రభుత్వం ఎన్నాళ్లోమనజాలదని నిజలింగప్ప ప్రకటన

లూధియానా, ఏప్రిల్ (యుఎన్ఐ)

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం కొద్దిరోజులకన్నా మనజాలదని ప్రతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అన్నారు.

"రాష్ట్రాన్ని స్వేచ్ఛతో అభివృద్ధి చేయాలి. ఇతరుల సాయంతోపని చేయ కూడదు" అని ఆయన గత రాత్రి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ అన్నారు

పంజాబ్‌లో శ్రీమతి తారకేశ్వరిసిన్హా ప్రసంగిస్తూ "కాంగ్రెస్‌లో చీలికకు శ్రీమతి ఇందిరే బాధ్యురాలు తన పదవిని సుస్థిరం చేసుకోవటానికే ఆమె ఆ పనికి పూనుకున్నది" అని అన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలలో పార్టీఅభ్యర్థిని బలపరచకుండా శ్రీమతి ఇందిర పార్టీకి ద్రోహం చేసారని శ్రీమతి సిన్హా అన్నారు

శ్రీమతి ఇందిరి గాంధీలలాగ కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూలదోసే ప్రయత్నాలలో నిమగ్నురాలై ఉన్నారని పంజాబ్‌లో ప్రసంగించిన పార్టీ యాలా మహారాణి అన్నారు.

పారిశ్రామికోత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

మధ్యకాలంలో, అనేక పరిశ్రమలలో ఉత్పత్తి 1969-70 సంవత్సరంలోచెప్పుకోదగినంగా పెరిగింది పెరుగుదల పాయింట్ క్రమంగావృద్ధిచెందుతూనేవుంది కూడా 1965, 67 సంవత్సరాలలో పారిశ్రామికోత్పత్తి వివరాలలో పాడ చూపిన మాంద్యం, 1968 దానిలో ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలవల్ల పరుగుంది అదిక ప్రాధాన్యం చూపే 59 రకాల పరిశ్రమలలో, సుడి పదార్థాలు లభించని కారణంగా ఉత్పత్తి దెబ్బతినకుండా చూడడానికై, 1966-67 నుండి ప్రభుత్వం దిగుమతులను ఉదారంగా అనుమతించింది పారిశ్రామిక కాలిన్యపు, జౌళి వాణిజ్యం, కంపెనీ వ్యవహారాలశాఖ వార్షిక నివేదికలో ఈ విషయాలు వెల్లడిఅయినాయి.

1968-70 సంవత్సరంలో, పంచదార పరిశ్రమ ఉత్పత్తిలో పెరుగుదల 40 శాతమూ, మోటారుకార్లు, ట్రాక్టర్లు స్కూటర్లు. ఎమ్మోనియం సల్ఫేట్ ఎరువుల విషయంలో 25 శాతమూ, అల్యూమినియం ఉత్పత్తిలో పెరుగుదల 11 శాతమూ ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. డీసెల్ ఇంజన్, విద్యుచ్ఛక్తితో నడిచే పంపుల ఉత్పత్తి 33 శాతం పెరిగింది.

చాలా పరిశ్రమలలో అధికోత్పత్తిని సాధించేందుకు సరానికి సరంపైగా అవకాశం కల్పించడమయింది. పేర్కొన్న పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలనూ ఇతర సామగ్రినీ వీలైనంత తక్కువగానే దిగుమతి చేసుకుని దేశంలోనే అవకాశమున్నంత మేరకు వాటిని తయారు చేయించేందుకు ప్రయత్నాలు నిరాటంకంగా సాగుతున్నట్లు నివేదికలో తెలియచేశారు. 1978తో అంతమైన ఏడు సంవత్సరాల కాలంలో దిగుమతి అవుతూండిన సరుకు సామగ్రులను దేశంలోనే తయారుచేసుకోవడంవల్లరు. 210 కోట్ల 80 లక్షల విదేశీ ద్రవ్యం ఆదా అయినట్లు కూడా నివేదికలో పేర్కొన్నారు.

హానిమన్ 215వ జయంత్యుత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 12

మొన్నటి దక్షిణ సూర్యగ్రహణమోకాలేజీలో హోమియో వైద్య విధాన వ్యవస్థాపకుడైన డాక్టర్ సామ్యుయెల్ హానిమన్ 215వ జయంత్యుత్సవం జరగింది

ఉస్మానియా అప్పటి వైస్‌ఛాన్సలరు డాక్టర్ రామేశ్‌పాయి అధ్యక్షత వహించారు.

"ఆంధ్రభూమి" యాజమానులలో ఒకరైన శ్రీ కె ఆర్ పట్టాభిరాం డాక్టర్ హానిమన్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు

జయంత్యుత్సవాలకు సెక్రటరీ కృష్ణారావు, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కాశీభూషణం ప్రభృతులు ప్రసంగించారు.

వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ శివవంకర్ వందన సమర్పణ గావించారు.

ఉదకమండలంలో బృహత్తర రేడియో టెలిస్కోపు స్థాపన

బొంబాయి, ఏప్రిల్ 12

ఉదకమండలంలో నెలకొల్పిన పెద్ద రేడియో టెలిస్కోపు పనిచేయడం ప్రారంభమైంది ఇది 530 మీటర్ల సిలిండ్రికల్ రేడియో టెలిస్కోపు ప్రపంచంలో చాలా పెదవీ, అతిశక్తివంతమైనవీ అగువటలో ఈ టెలిస్కోపు ఒకటి

బొంబాయిలో టాటా ఫండమెంటల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ జె ఆర్.డి. టాటా విలేకరులగోష్ఠిలో ఈ విషయం తెలిపారు.

రేడియో-ఖగోళశాస్త్ర పరిశోధనలకు ఉపయోగపడే పెద శాస్త్రసాధనమిది దిని రూపకల్పన, నిర్మాణమూ అన్ని భారతదేశంలోనే జరిగాయి దినికి 5రిలక్షల రూపాయలైంది ఇనినవన్ ట్రాన్స్‌మిటర్లు, సెయిన్ లెస్ సిల్‌తీగలు, పెద్దసైజు జేరంగులూ, ముఖ్యంగా 4,000 డాలర్లు కిమ్మతుచేసే ఒంటిలేను కంప్యూటరు వంటి సున్నిత పరికరాల కొనుగోలు నిమిత్తం ఈ పథకానికి అమెరికా జాతీయ సైన్స్ ఫౌండేషన్ 70,000 డాలర్లు గ్రాంటు (విరాళం) ఇచ్చింది. ఈ కంప్యూటర్ వల్ల ఈ రేడియో టెలిస్కోపు శక్తి సమర్థాలు పెరిగినవి.

టాటా పరిశోధనసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. జి. కె. మీనన్ ఈ పథకం గురించి వివరిస్తూ దీనిని టాటా పరిశోధనసంస్థ నిర్దేశకత్వం క్రింద భావించి రూపకల్పనచేసి నిర్మించటం జరిగిందని చెప్పారు. "శాస్త్రపరిశోధనరంగంలో భారతీయ శాస్త్రజ్ఞులు అగ్రశ్రేణి ప్రతిభకు ఈ రేడియో టెలిస్కోపు నిదర్శనం"అని డాక్టర్ మీనన్ అన్నారు.

ఈ ప్రాజెక్టు మేనేజరు డాక్టర్ జి. స్వరూప్ ఇటా చెప్పారు. "ఉదకమండలంలో సేకరించే సమాచారం ప్రపంచం అంతటా రేడియో ఖగోళశాస్త్రవేత్తలకు గొప్ప ఆసక్తికరమైనదిగా ఉంటుంది ముఖ్యంగా దూరాన ఉన్న నక్షత్ర మండలాలకు ఇక్కడినుండి చాలా స్పష్టమైన రేడియో ఫోటోలు తీయవచ్చు" డాక్టర్ స్వరూప్ 1856 నుంచి 1963 వరకు అమెరికాలో ఉండి మొదట హార్వర్డు యూనివర్సిటీలోనూ ఆ తరువాత కార్నెల్ పల్లు యూనివర్సిటీలోనూ లోనూచదివి డాక్టరేట్ పుచ్చుకున్నారు ఈయన 1963 నుంచి ఉటీ ప్రాజెక్టులో పనిచేస్తున్నారు.

భారతదేశం భూమధ్య రేఖకు చేరువగా ఉన్నందున, ఈ ఉపకరణాన్ని విదేశీయులకే కాక భారతీయులు కూడా ఉపయోగించుకొని ఆపూర్వమైన పద్ధతిలో దినికి రూపొందించారు. ప్రపంచంలో దినితో సమమైన శక్తి సామర్థ్యాలు గల రేడియో టెలిస్కోపులకు అయిన దానికంటే దీనికి అయిన వ్యయం చాలా తక్కువ ఈ టెలిస్కోపు ఆకాశాన్ని చూసేశక్తి ఆకాశానికి సమాంతరంగా ఉండేలాగా ఏర్పాటుచేశారు

రేడియో గెలాక్సీలు, ముఖ్యంగా సుదూరంలో ఉండి మిణుకు మిణుకుగా కనుపించే వాటిని గురించి లూకార్ ఆక్టేవస్ పద్ధతి(ఒక గ్రహానికి మరో గ్రహం అడ్డు వచ్చినప్పుడు చీకటి ఏర్పాడే పద్ధతి)లో పరిశీలనలు జరుపుతారు గ్రహాలమధ్య శాంతి పరిజ్ఞలనాలను, శాస్త్రాలను, పల్సార్లను పరిశీలిస్తారు గ్రహాలనుంచి వెలువడే రేడియో తరంగాలను ముఖ్యంగా బృహస్పతి నుంచి వెలువడే వాటిని) నక్షత్రాల నుంచి, సూర్యుని నుంచి వెలువడే వాటిని పరిశీలిస్తారు.

నగర గ్రంథాలయాల గ్రాంట్ల దరఖాస్తులకు మే ఒకటి తుదిగడువు

హైదరాబాద్, ఏప్రిల్ 12

జంట నగరాలలోని ఎయిడెడ్ గ్రంథాలయాలు ప్రభుత్వ గ్రాంటు పొందడానికి తుది గడువు మే ఒకటవ తేదీగానిర్ణయించారు వీరు డైరెక్టర్ ప్రభుత్వ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ద్వారా దరఖాస్తు పంపించాలి. ఈ దరఖాస్తు ఫారాలు నగర గ్రంథాలయ సంస్థ 3-6-199 హిమాయత్ నగర్ హైదరాబాద్ 29లో లభించ గలవని నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియ జేసారు

రేపు నాగారం ప్రైమరీ స్కూలు వార్షికోత్సవం

హైదరాబాద్, ఏప్రిల్ 12

మేడ్చల్ మండలానికి చెందిన నాగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఈ నెల 14న తేదీ సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది

ఈవార్షికోత్సవం ఇదివరకే జరిగినట్లు 11వ తేదీ పత్రికలో పొరపాటుగా ప్రచురితమైనది.

మానవజాతి మనుగడకై అణుయుద్ధ నివారణకు ప్రపంచవ్యాప్త పోరాటం

మాస్కోలో లెనిన్‌శతజయంతి సమావేశంలో కృష్ణమీనన్ ఉద్బోధ

మాస్కో, ఏప్రిల్ 12 (టాస్)

లెనిన్ భావాలను నిన్న వివిధ తెగలకు, దేశాలకు జాతులకు చెందిన అసంఖ్యాక ప్రజలు బలపరుస్తున్నారని వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

లెనిన్ శతజయంతి సందర్భంగా జరుగుతున్న ప్రపంచ శాంతిసమితి అధ్యక్షుడి సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

శాంతిని నిలుపుకోవడానికి యత్నించడం శ్రీ పరుషులందరి కర్తవ్యం అని ఆయన ఉద్బోధించారు. కొందరు అసలు యుద్ధం జరగదనే భావించేవారు ఉన్నారు కాని గత పంథలు నిష్క్రియ, అస్త్రాలనూ, అణ్వాయుధాలనూ నిలవ చేసినప్పటి మరణశిక్షా కాదనియుధాలు కొనసాగించడ నికేనని ఆయన అన్నారు ఈ కళ్ళ అణ్వాయుధాలకి వ్యతిరేకంగా జరిపే పోరాటం మానవజాతి మనుగడకు జరుగుతున్న పోరాటమనీ కృష్ణమీనన్ అన్నారు. పుర్రోగామీ ప్రజాభిప్రాయమే ప్రపంచశాంతిని కాపాడుతుందని ఆయన అన్నారు ప్రపంచ దేశాలన్నింటా యీ పాత్రను నెరపే పరిస్థితులు కలిగినందుకే లెనిన్ మహాదాశయాలు మరిన్ని ప్రోత్సహిస్తున్నాయని ఆయన అన్నారు.

సోవియట్ వ్యవస్థను అణచివేయడానికి సామ్రాజ్య వాదులు అత్యాధునిక ఆయుధాలను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు

"శాంతి పాలనకోసం, అన్ని తరగతుల దోపిడీలు దుర్నిర్మాణాలు వ్యతిరేకంగా మనం పోరాడుతున్నాం" ఆఫ్రికా తమ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్న అరబ్ ప్రజల పోరాటాన్ని మనం బలపరుస్తున్నాం" జాతి వివక్షతకు వ్యతిరేకంగానూ యుద్ధాలు సామ్రాజ్యవాదం దురాక్రమణ వ్యతిరేకంగానూ పోరాడుతున్న అమెరికన్ ప్రజాపరాల ఉద్యమాన్ని బలపరుచాలని కృష్ణమీనన్ కోరారు

వారణాసి యువ చిత్రకారులకు జాతీయ అవార్డు

వారణాసి ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

లలితకళా అకాడెమీ నిర్వహించిన చిత్రకళా ప్రదర్శనలో వారణాసికి చెందిన ఇద్దరు యువ చిత్రకారులకు ఈ సంవత్సరంజాతీయ అవార్డు లభించినది

శ్రీ యు శు లు రిక్రిప్ దనగుప్త బట్టీర్ సింగ్ కాటే ఇరువురు లలితకళా విద్యాలయం లలితకళా విభాగంలో అధ్యాపకులుగా పని చేస్తున్నారు.

"పోయిన యౌవనము పునరుద్ధరించుకోండి

పెండ్లికముందు, పెండ్లి తరువాత ఒక వేళ మీరు బలహీనతగా యున్నచో మీరు చిన్న పనులు చేయుటకైనా శక్తి ఎక్కువ వినియోగించుట వలన, వంశపారంపర్యానికి హాని పరియోగము వలన బలహీనతగా మరియు స్త్రీ భోగము చేయు సమయము శీఘ్ర స్కలనము అప్పుడు కి చికిత్స చేయబడును ఈ భాగములందు దూరము కాలయము నన్నప్రజ్ఞతో చెందిన డా॥మలిక్ (R.M.P.)

గారి చికిత్స పొందండి

పోటు మరుగుకండి ఈ యొక్క మందులుడాక్టర్ మలిక్ గారి వంశపారంపరముగా 150 సంవత్సరముల నుండి వాడుచూ నున్నారు.

పనిచేయు సమయము ఉదయం 9 నుండి 1 వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 వరకు

మోడరన్ డిస్పెన్సరీ

మొదటి అంతస్తు నంబరు 3-6-టూకోటాకోటి నారాయణగూడ, హైదరాబాద్ ఫోన్ 35401

చూడండి, మీకే తెలుస్తుంది...
సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్!

వలిశములను చూడండి. బట్టలను ఆరు సారి జాలించువుతు కొంచెము టినోపాల్ వేయండి. అప్పుడు చూడండి. బట్టలు ఎంత తెల్లగా, కళ్ళు మిరుమిట్లుగొలిపేలా ఉన్నాయో! టినోపాల్ ఎంత తెల్లగా చేస్తుంది! మీ బొక్కాడు, చీరలు, దుప్పట్లు, తువ్వాళ్ల మొదలైనవి మెరుస్తూ ఉంటాయి!

జాగ్రత్త ఇచ్చు? బట్టకు ఒక పైపా కూడ కాదు! టినోపాల్‌ను కొనండి. కెమ్యులర్ ప్యాక్, మితవ్యయ ప్యాక్ పరియు బాక్స్‌కి పరిపోయే పొట్లము—మూడు ప్యాకింగులలో లభిస్తోంది.

® టినోపాల్ కె.ఆర్. గైగి ఎస్.ఎ. బాసెల్ స్విట్జర్లాండ్‌వారి రెజిస్టర్ డ్ ట్రేడ్ మార్కు.

సుప్రీమ్ గైగి లిమిటెడ్, పి.ఓ. బాక్స్ 11050, బొంబాయి 20 బి.ఆర్.

Shilpi SGT-1A/69 Tel.

ఓగలె ప్రభాకర్ లాంతరు



కన్ను పొడుచుకొన్నా కనపడని చీకట్లో, రాళ్లూ రప్పలూగల చోట్ల, ఎగుడు దిగుడుగా ఉండే కొండ దారుల్లో, చెట్టూ పుట్టల్లో, పురుగూ పుట్రా ఉండే చోట్ల, వెలుగునిచ్చి చక్కగా దారి చూపుతుంది.

ఓగలె గ్లాస్ వర్క్స్ లిమిటెడ్,
ఓగలెవాడి జిల్లా: సతారా.

STUDA 4/69

ఫోనోరమా

ఎంటర్ ప్రైజెస్ రిజిస్టర్డు

జాంబాగ్‌రోడ్, హైద్రాబాద్

ఈ క్రింది ఇవ్వబడిన పరున నెంబర్లు గల వారు తేదీ 11-4-70 నాడు "PHILIPS VIKRAM" ఫిలిప్స్ విక్రమ్ ట్రాన్సిస్టర్లు పేల్చినట్లు ప్రకటింప బడుచున్నది.

1153	544
1826	667
771	461
1075	977
660	190
828	1 80
45	1550
1239	1893
765	728
800	263

గమనిక - ప్రదానోత్సవ నాడు అనగా 11వ ఏప్రిల్ 1970 నాటినుండి ఒక నెల వరకు మాత్రమే బహుమతులు తీసుకొనవలయును తరువాతి ఏ మాత్రమైన క్లేమ్ చెల్లదు.

(IZRA)

ప్రకటన

ఇందు మూలముగా సర్వజనులకు తెలుపుట ఏమనగా మా క్లియింటు, సాబే వాఘులేఅండ్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ నిజామాబాదువారు, లేటు దివ పెల్లి లింగారెడ్డిగారి వారసులగు శ్రీమతి రత్నమ్మ, కామవ్వ, ఎస్. లింగారెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, ఎస్. రాజిరెడ్డి, ఎస్. హనుమంతరెడ్డి దివ పెల్లి కాపరస్తులవద్ద, వారి ప్లాటు నెం బరు. ఎస్. నెంబరు 163లో గలది, దానిపై ఉన్న ఇల్లు వగైరాలో సహా పాడవు 330 వెడల్పు 60, హద్దులు. ఉత్తరము ఆర్ లింగాధర్ మరియు కొలాసాదం బాలీసలను, దక్షిణము P.W.D. Road తూర్పు మాక్లియింటు యజమానత్వ స్వాధీనములో ఉన్న ప్లాట్లు 1.2 నంబరు గలది, 330 పొడవు 120 వెడల్పు, పడమర హనుమంతరావు ప్లాటు, దివ పెల్లి రైల్వే స్టేషన్‌కు సమీపమున, దివ పెల్లి గ్రామ పంచాయతీ సివారులో ఉండబడింది, పైవారితో కొనుటకు అగ్రిమెంటు చేసుకొని డబ్బు బయానావారికి ఇచ్చినారు

పై చూపబడిన ఆస్తికి సంబంధించి ఎవరికైనా, ఏలాంటి హక్కు, భాగము, యజమానత్వము, గిర్వి, వగైరా ఏదేని ఉండినట్లు అవుతే దస్తావేజులతో ఉన్నా, ఇట్టి ప్రకటన అయిన వారం రోజులలో, నా వద్దకు వచ్చి పరిష్కరించుకొనగలరు. వారాంతం, మా క్లయింటు పై వారికి మిగితా డబ్బు చెల్లించి, రిజిస్ట్రేషన్ బయనా మా రిజిస్ట్రి చేయించుకొనవలెను. తరువాతి ఎవరిదేని ఏలాంటి ఉజరు చెల్లనేరదు

తేదీ 30 3-1970 ఇట్లు

కె. ఆర్. స్వామి
ఎడ్వోకేట్
నిజామాబాద్

R-4748 & 5749

సరేలు గ్రామంలో పుణ్యతీర్థ వినియోగ ఉత్సవాలు

నల్లగొండ, ఏప్రిల్ 12

నల్లగొండ జిల్లా పర్వేలు గ్రామంలో ఈ నెల 21,22 23 తేదీలలో స్థానిక సర్వోదయ ఆశ్రమం అధ్వర్యాన పుణ్యతీర్థ వినియోగ మహోత్సవం జరుగుతుంది. ఈ పండగ్రామాలలో కొనసాగే పుణ్యక్షేత్ర ప్రదర్శనానికి శ్రీ సర్వేశ్వర్ గాంధాన్యామీజీ ప్రారంభోత్సవం చేసారు ఉత్సవ కార్యక్రమాలను శ్రీ అనూరా తెంద పరిపత్తి స్వాములవారు ప్రారంభిస్తారు.

మూడు రోజులపాటు కొనసాగే ఈ ఉత్సవాలలో నిత్యం ఉదయం సాయంకాలం నవ్వహారాదన హోమం గ్రంథపఠనం బిల్వార్చన పురాణకాలక్షేపాలు ఆధ్యాత్మికోపన్యాసాలు, హరికథా కాలక్షేపాలు జరుగుతాయి.

నేడు హైస్కూలు విద్యార్థుల నిరసన సమావేశం

హైదరాబాద్ ఏప్రిల్ 12

తెలంగాణా హైస్కూల్ విద్యార్థి కార్యాచరణ సమితి సమావేశం శ్రీ గోపాల్ అధ్యక్షులలో ఇటీవల గౌలిగూడలోని ప్రజాసమితి ఆఫీసులో జరిగింది.

విద్యార్థుల అరెస్టులను తీవ్రంగా ఖండించారు

తెలంగాణలోని అన్ని ప్రాంతాలలోను ఈ నెల 13వ నిరసన దినంగా సమర్థించాలని తీర్మానించారు ఆ రోజు నిరసన సూచనగా సమావేశాలను జరుపాలని హైస్కూల్ విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు.

జంటనగరాలలోని విద్యార్థులందరూ తరగతులను బహిష్కరించాలనీ, రెడ్డిహాస్టల్‌లో జరిగే నిరసన సమావేశానికి అందరూ హాజరు కావాలని కార్యాచరణ సమితి కార్యదర్శులు విజ్ఞప్తి చేసారు.

గ్రామాలు ఉద్యోగి నిరవధిక నిరాహారదీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 12

గ్రామాటూల్స్ కంపెనీలోని హోల్జు ఫౌండివిభాగం సిబ్బంది, కార్మికసంఘం ఆత్మాహుతి సమావేశం ఈ నెల 9వ ఇక్కడ జరిగింది. ఉపాధ్యక్షుడు శ్రీ పయాజుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఉద్యోగులు కార్మికులు గత 37 రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షను ఆపుచేయాలని వారు తీర్మానించారు. నిరాహారదీక్ష విరమణ రోజునుండి శ్రీ ఆర్. కె. కామ్యూల్ నిరవధిక నిరాహారదీక్షకు పూనుకుంటున్నట్లు వారు ప్రకటించారు.

తమ న్యాయపరమైన కోర్కెలను పరిష్కరించలేక పోయినట్లయితే ఐ ఎన్. టి. యు సి.కి అనుబంధంగా ఉన్న పవర్ వర్కర్‌లోని అన్ని కార్మికామిక. కార్మిక సంఘాలు సానుభూతి సమ్మెకు పూనుకొంటాయని శ్రీ పయాజుద్దీన్ హెచ్చరిక చేసారు.

ఎక్కడింగం పందన సమర్పణ చేసారు.

వర్ధమానదేశాలలో వైద్యులపాత్ర

వైద్యుడు సర్వసాధారణంగా మన ఆ పరిసరాలలో ఒకరుగా ఉంటూ ఉంటాడు వైద్యుడు మంచివాడుగా ఉండాలని కోరుకుంటూ ఉంటాము. సాధారణంగా మంచివాడుగా ఉంటాడనే భావిస్తూ ఉంటాముకూడా

అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే "మంచి వైద్యుడు" అంటే ఎవరు? వ్యక్తిగతంగా మనకు, ఆరోగ్య పరిరక్షణ విషయంలో అవసరమైన సహాయం చేయగల సామర్థ్యం ఆయనకు ఉండాలి ప్రధానంగా. అంటే వ్యక్తి దేహస్థితిని గురించిన పూర్వ విషయాలను తెలుసుకోవాలి పరీక్ష జరపాలి. దేహానికి సంబంధించిన రోగ లక్షణాలు ఏమిటో గ్రహించాలి. తెలుసుకున్న వివిధాంశాలను క్రోడీకరించుకుని రోగ నిదానం జరపాలి అనుపాన చికిత్స ఏమిటో నిర్దేశించాలి అసలు ఆ రోగానికి గల మూల కారణాన్ని తొలిగించడానికి పూనుకోవాలి వైద్యుడైనవాడైనా ఈ విధులను ఎంతవరకు నిర్వర్తించగలడు అన్నది, ఆయన ఉనికినిబట్టి ఆధారపడి ఉంటుంది.

ఆగ్నేయఆసియా దేశాలలో వ్యక్తుల జనపత్రాలను క్షీణింపచేసే వ్యాధులనూ ప్రాణాపాయకరమైన వ్యాధులనూ చాలా వాటిని అనుభవజ్ఞులైన వైద్యుని ద్వారా గ్రహించవచ్చు మెలుకువల ద్వారానూ, పైపోర్కు పు. డి ని గురించి కొలతలు తీసుకునే యంత్ర సాధనం వంటి సాధారణ పరీక్షా పరికరాలద్వారానూ. రక్త, మూత్ర పరీక్షల వంటి వాటిద్వారానూ నిర్ణయించి తెదమగుణంగా చికిత్స చేసేందుకు వీలున్నది. తగు మాత్రపు శదతో, సామాన్యమైన ఈ పరికరాలు, పద్ధతుల ద్వారానే, కార్యకోళానికి, పేదలకూ సంబంధించిన అనేక వ్యాధులనూ, అంటు వ్యాధులనూ గురించవచ్చు అయితే ఈ విషయం తరితరాలని మరుగున పడిపోతున్నది అత్యాదునిక మైన, విలువైన పరికరాలు, సాధనాలు పోవటంచేత 'అభివృద్ధి' కృషి కుంటుపడుతున్నదని అంటూ ఉండటం మనం వింటున్నాము

భారతదేశంలోని 40 కోట్ల మంది గ్రామస్థులకు ఈ సునిశితమైన పరికరాల వల్ల కలిగే ప్రయోజనం బహుస్వల్పం. వైద్యశాస్త్రంలోని పరిశోధన విభాగాలలో వ్యక్తమవుతున్న గొప్ప అభివృద్ధిని కించపరచాలని నా అభిమతం కాదు. వైద్యంలో వివిధ ప్రతిభలకూ విధానాలకూ గల ప్రాముఖ్యతను బోధించడం అవసరం. రోగనిదానానికి ఉపయోగపడే అత్యాధునిక సాధనాలు, పరికరాలు తమ వద్దలేని పక్షంలో తాము చేయగలిగేదేమీ ఉండదనే నిస్సహాయ స్థితికి వైద్యులు రాతారు.

వైద్య, ప్రజారోగ్య రక్షక సిబ్బంది పొందుతున్న శిక్షణలో మరో లోపం కూడా ఉంది. వచ్చిన రోగులకు పరీక్షలు జరిపి తెలుసుకున్న విషయాలను ఆయా రోగ లక్షణాలను, తాము సూచించిన చికిత్సను గురించి వ్రాసి ఉంచుకోవటంలేదు, విద్యార్థులు ఎంతో ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. కొందరు ఉదాసీనత కనబరుస్తున్నారు ఈ ధోరణి పోవటం చాలా అవసరం. లేని పక్షంలో, ఆగ్నేయాసియా దేశాలలో వైద్య సిబ్బంది సిద్ధంచేసే లెక్కలనూ, ఇతర వివరాలనూ. ఇతరులు నమ్మదగినవి కావు అనే భావం ఉన్నది.

అందునేమ వైద్యులు. వారు ఎక్కడ ఉంటున్నప్పటికీ, వచ్చిన వారి ఆరోగ్యమేమిటో నిర్ణయించి తగు చికిత్స చేయగలిగి ఉండాలి చాలినన్ని మందులు వారికి అందుబాటులో ఉండే పక్షంలో అనేక వ్యాధులను వారుకుదుర్చగలిగి ఉంటారు ఇలా జరగాలి అంటే వైద్యులంతలో మొ తమ్మీద సాధిస్తున్న అభివృద్ధిని వైద్యవిద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలిగిన వ్యాధులవ్యాప్తికి సంబంధించిన తీరు తెన్నులలో డాక్టర్ వి. టి. హెచ్. గుణరతనె

అలోపతి మూలికామార్గులకు అనుగుణంగా వ్యవహరిస్తూ, అసలు వ్యాధిరాకుండా ముందుగానే నివారించడంలో సమస్యా కొత్తకొత్త విధానాలను పాటిస్తూ ఉండటం అవసరమవుతుంది

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సిబ్బందికి ఇచ్చే శిక్షణలో వ్యాధులేని రాకుండా నివారించేందుకు ముందుగా వేతగుజ్రాతులు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యమన్న సూత్రాన్ని నొక్కి చెప్పటం అవసరం. ఈ తీరు కోదగిన వేరేరు ముందుజ్రాతులను గురించి వైద్య విద్యార్థులు కూడా తెలుసుకొని ఉండాలి వైద్య పటబి దులు చాలా మంది విద్యార్థులకు ఇలాంటి పద్ధతులలో ఏకక్కాటి స్వయంగా జరపకపోయి ఉండటం విచారకరమైనసంగతి ప్రజల ఆరోగ్యస్థాయిని పెంపొందించడంలోనూ, వ్యాధులు అసలురాకుండా నివారించడంలోనూ గోళాలతో వ్యవహరించే సందర్భంలోనూ వైద్యుడైనవాడు అధ్యాపకునిగా భావించుకోవాలి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో, వారికి వచ్చిచెప్పి, తెదను గుణమైన మార్పును వారివైఖరిలో వైద్యుడు కల్పించాలి

మనదేశాలలో వైద్యుడు కేవలం వ్యక్తులకేకాక, ఆయా ప్రాంతాలలోని యావత్తు సమాజానికే మేలుచేకూర్చి వలసినవాడై ఉండాలి. సాముదాయికంగాకూడా రోగనిదానం జరిపి చికిత్స సాగించవలిగి ఉండాలి సమాజంలోని అందరినీ, వారిమన సత్తాలనూ వారి పరిసరాలనూ దృష్టిలో ఉంచుకుని, ఏ వ్యాధులన్నవా వారిలో ఏవిధంగా వ్యాపి సవో తెలుసుకుని, తగు జాగ్రతలను బోధించడం ద్వారా అసలు వ్యాధులు రాకుండా నివారించేందుకు వైద్యుడు పూనుకోవడం అవసరమవుతుంది. ఇందుకు వారు తగినంత శ్రద్ధ చూపి, పరిజ్ఞానాన్ని అలవరచుకోవలసి ఉంటుంది.

సమాజస్థాయిన ఆరోగ్య రక్షణకు గాను వైద్యులను నియమించే ఇప్పటి పద్ధతి త్రిప్పిరంగా లేదు యుపకులైన వైద్యులు చాలామంది, వైద్యశాలల్లో కూర్చుని వచ్చినవారికి మందులిచ్చేందుకే ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికీ, వ్యక్తులచికిత్సకే వైద్యవిద్యా బోధనతో ప్రాధాన్యం చూపుతున్నారు తప్ప కాకుండా, సాముదాయికంగా ప్రజలప్రవర్తనను గురించీ, సమాజ స్థాయిన ఆరోగ్య పరిరక్షణ గురించి మరింత ఎక్కువగా బోధించేపక్షంలో పరిస్థితి మెరుగవవచ్చు

యావత్తు సమాజపరంగా ఆరోగ్య పరిరక్షణకు కృషి జరుగవలసి ఉన్న కారణంగా, వైద్యులు ప్రజారోగ్య రక్షణతో సంబంధంలల ఇతరవిభాగాలతో కలిసి మెలిసి, ఒకటుగా పని సాగించవలసి ఉంటుంది వారిలో అహంభావం పనికిరాదు ఇలాంటి రంగంలో వైద్యులూ నర్సులూ ఇతర సిబ్బందీ పరస్పరం సహకరించుకుంటూ ఎదిటివారి సమస్య ఏమిటో పరిగా తెలుసుకుని, ఆ సమస్యకు పరిష్కారం మేటోలో సులభంగా వారికి అర్థమై అవగాహనలో పెట్టేవిధంగా ఎరుకపరచేందుకు పూనుకోవాలి

ఏదేశంలోనైనా అందులో నూ ముఖ్యంగా అభివృద్ధి చెందుతూన్న దేశాలలో వైద్యులకు, ప్రజారోగ్య రక్షణ కార్యక్రమాలకు ప్రయోజనకరంగా, కలుగుటంలో నిర్వహించడంలో, వని సమన్వయంతోనూ జరపించడంలో ప్రత్యేకశ్రద్ధ ఉండాలి కేవ్వగుప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో. ఏమందు ఎప్పటికి అవసరమో తెలుసుకుని అది తగినంత నిలచిపోకుండా సరఫరా అయ్యేలా చూడటం అవసరం. అటు వ్యాధులు ఎవైనా బయలుదేరినప్పుడు అవి వ్యాపించకుండా అరికట్టేందుకు, నెంటనే తగిన చర్యలు తీసుకోవలి. ఆరోగ్యంతో బాధపడుతూ, బాధా నివారణకోసం వచ్చేవారికి రాత్రింబగళ్ళు అవసరమైన చికిత్స జరగేటు చూడాలి ఈరకమైన విధులనిర్వహణ గురించికూడా వైద్య కళాశాలలో బోధించాలి

సాముదాయికంగా ప్రజల ఆరోగ్యాన్ని పరీక్షించడానికి మెరుగుపరచడానికి సంబంధించి స్థితిగతులను తుల్నింగా అవగాహన చేసుకుని, అనువైన పద్ధతులను రూపొందించి వారిని అనుసరిస్తే ప్రజలకు అవసరమైన సేవాసదుపాయాలు లభింపచేయగలగురని వైద్యశాస్త్ర అధ్యాపకులకూ, వైద్యులకూ శాస్త్రవేత్తలకూ, జీవరసాయన శాస్త్రజ్ఞులకూ, తెతితెరులకూ స్వల్పవ్యయవిధానాలు శిక్షణఇప్పించడం అవసరం. వైద్యప్రజారోగ్యరక్షణ సదుపాయాల కల్పనకు సంబంధించిన వేర్వేరుశాఖలవారూ, నేడోడు వారిదుగున వ్యవహరించి. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ప్రజలఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు నిరంతరం కృషి జరగడం ముఖ్యం.

డాక్టర్ వి. టి. హెచ్. గుణరతనె

బీహార్‌లో ఎగువసభ రద్దు ప్రతిపాదనకు కౌన్సిల్ వ్యతిరేకత

పాట్నా ఏప్రిల్ 12 (పిటిఐ)

బీహార్‌లో విధానపరిషత్తు రద్దుకు విధానసభ సోమవారం నిన్న తీర్మానాన్ని ఎగువసభ నిన్న వ్యతిరేకించినది

అదికజనభాలల విస్తృతి రాష్ట్రాలలో ఎగువ సభలు ఉండాలన్న రాజ్యాంగ నిబంధనలద్వారా బీహార్‌లో ఎగువసభను కొనసాగించవలసి వారి మెటుకు విజ్ఞప్తి చేస్తున్న ఒక తీర్మానాన్ని విధానపరిషత్తు నిన్నయాజ్ఞ వాణీ వోటుతో ఆమోదించినది

ఉభయ కాంగ్రెస్ పార్టీలు సంయుక్తంగా ఈతీర్మానాన్ని ప్రతిపాదించారు.

14న మెడ్యూల్డ్ కులాల టీచర్ల సభ

హైదరాబాద్, ఏప్రిల్ 12

మెడ్యూలు కులాలకు చెందిన ఉపాధ్యాయుల మహాసభ ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాదులోని వెడ్డింగ్ మెడిల్ అసోసియేషన్ హాలులో జరుగుతుంది ఆ రోజు సాయంత్రం 6.30 గంటలకు అదే హాలులో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవసభ జరుగుతుందని శ్రీ బి మునుస్వామి ఒక ప్రకటన చేసారు.

ప్రైమరి పాఠశాలల ఉపాధ్యాయులుధర్నా చేయనున్నట్లు ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 12

ప్రభుత్వ ఆర్డరు సవరించి ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 150-180 స్కేలును అమలు పరచవలసినదిగా ఆయా జిల్లా విద్యాశాఖాధికారుల దృష్టికి ఎన్నో సార్లు తెచ్చినను ఫలితం లేకపోయినదని రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె జనార్దన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

పత్రం గోపాలలోగా ఉపాధ్యాయులకు ఈ స్కేలును అక్టోబర్ నెలనుండి లెక్కించి ఇవ్వని పక్షంలో ప్రతి జిల్లా విద్యాశాఖాధికారి ఆఫీసుఎదుట తమ జిల్లా శాఖలవారు ధర్నా జరుపవలసిన అయిన హెచ్చరిక చేసారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి తగిన శ్రద్ధ వహించవలసిందిగా ఆయన విద్యాశాఖ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేసారు

గుజరాత్ మంత్రివర్గాన్ని కూలద్రోయాలన్న యోచనపై స్వతంత్రపార్టీలో విభేదాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

గుజరాత్ స్వతంత్రపార్టీ శాయకుడు శ్రీ సి సి దేశాయ్‌ని పార్టీ నుండి బహిష్కరించాలని తాను (శ్రీ మసానీ) పట్టుదలగా ఉన్నందుకు నిరసనగా సూచనగా ఆచార్యులంగా పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని నిన్న బహిష్కరించాలని నిన్న విషయాన్ని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. మసానీ ఖండించారు

స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశానంతరం శ్రీ మసానీ విలేకరులతో మాట్లాడుతూ అమృతసర్‌కు పోయి ఉన్నందున ఆచార్యులంగా నిన్నటి కార్యవర్గ సమావేశానికి హాజరు కాలేదని చెప్పారు.

శ్రీ సి.సి. దేశాయ్‌ని పార్టీనుండి బహిష్కరించడానికి ఆచార్యులంగా వ్యతిరేకిస్తున్నానని, ఈ వ్యవహారంలో రాజాజీ జోక్యానికి విజ్ఞప్తి చేసానని పత్రికావార్తలు వెలువడాయని ఒక విలేకరి సూచించగా, శ్రీ మసానీ పై విధంగా సమాధానమిచ్చారు.

శ్రీ దేశాయ్‌ని బహిష్కరించినట్లయితే రామ్‌గఢ్‌శాఖలో తిరుగుబాటు సంభవమని ఇటీవలనే గుజరాత్ పంచాయితీ ఎన్నికలలో ఆచార్యులంగా దృఢాభిప్రాయంతో ఉన్నట్లు వార్తలు తెలుపుతున్నాయి

స్వతంత్రపార్టీ గుజరాత్ శాఖ అధికార కాంగ్రెస్ తోడ్పాటుతో శ్రీ హితేంద్ర దేశాయ్ మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి సుముఖంగా ఉన్నట్టు చెబుతున్నారు ఐతే ఆ విధానాన్ని శ్రీ మసానీ వ్యతిరేకిస్తున్నారు. జాతీయస్థాయిలో స్వతంత్రపార్టీకి, ప్రతిపక్ష కాంగ్రెస్‌కు మధ్య సంబంధాలవృద్ధిని మసానీ వ్యతిరేకిస్తున్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శ

గుజరాత్‌లో అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న తాపత్రయంతో, స్వతంత్రపార్టీ గాష్ట్రశాఖ ప్రధాని ఇందిరాగాంధీ పార్టీ ఆడించినట్లు ఆడుతున్నదని ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శించినది.

"రాజకీయ, ఆర్థిక విషయాల సమీక్ష" అనే కాంగ్రెస్ వారపత్రిక తాజా సంచిక సంపాదకీయంలో, హితేంద్రదేశాయ్ ప్రభుత్వాన్ని కూలద్రోయడంలో స్వతంత్రపార్టీ రాష్ట్రశాఖ కేంద్ర నాయకుల అభిమతాలను ధిక్కరిస్తున్నారని చెప్పారు.

పంజాబు లాటరీ ఫలితాలు

చండీఘడ్, ఏప్రిల్ 12 పి టి ఐ)

పంజాబు ప్రభుత్వం వారంవారం నిర్వహిస్తున్న లాటరీలలో రెండవ డ్రా ఫలితాలు ఈ క్రింది విధంగా ఉన్నవి

లక్ష రూపాయల చొప్పున రెండు మొదటి బహుమతులు డి. 140710 సి 277676 లకు పది వేల రూపాయల చొప్పున రెండు రెండవ బహుమతులు. సి. 304503, డి. 295617 లకు లభించాయి.

15న రైల్వే వారోత్సవాలు ప్రారంభం

హైదరాబాదు, ఏప్రిల్ 12 (ఎ ఎన్ ఎస్)

రాష్ట్ర గవర్నర్ శ్రీ బండూభాయి దేశాయి ఈ నెల 15వ తేదీ సాయంత్రం రైల్వే రిక్రియేషన్ క్లబ్‌లో జరిగే సభలో రైల్వే వారోత్సవాలను ప్రారంభించి రైల్వే ఉద్యోగులకు అవార్డులను బహూకరిస్తారు.

విజయనగరంలో ఘంటసాలకు సన్మానం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయనగరం ఏప్రిల్ 12

విజయనగరం సంగీత కళాశాలలో ఇటీవల జరిగిన సభలో నేపథ్యగాయకుడు కళాప్రపూర్ణ ఘంటసాల వెంకటేశ్వరరావును కళాశాల అధ్యాపకబృందం సభ్యులు సన్మానం చేసారు. సభకు కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ డి భానోజీ నారాయణరావు అధ్యక్షత వహించారు, కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ వి. వెంకటరావు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావును సన్మానపత్రంతో సత్కరించారు శ్రీ పి గోపాలరావు వందన సమర్పణ చేసారు.

ప్రైవేటు ప్రాక్టీసుపై పదిరోజులలో నిషేధం తొలగింపు

రాజమండ్రి, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేసుకోవడాన్ని అనుమతించే ప్రభుత్వ నిర్ణయం వారంరోజులలో వెల్లడి కాగలదని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి తెలిపారు

33 లక్షల రూపాయలతో ఇక్కడ నిర్మించిన జిల్లా కేంద్ర ఆస్పత్రిని ఆదివారం ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసారు ప్రభుత్వ డాక్టర్లు ప్రయివేటుప్రాక్టీసు చేసుకోవడాన్ని నిషేధించడం వల్ల సాధించినది. 60 లక్షలు ప్రభుత్వానికి లభించాలనని తలచామనికాని ప్రభుత్వ విధానం విఫలమయినదని అందువల్ల ప్రయివేటు ప్రాక్టీసును అనుమతించే విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి తెలిపారు

గత సంవత్సరమే ప్రభుత్వం ప్రాక్టీసును నిషేధించినది

గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా సమస్యపై చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12

ఇక్కడ జరిగిన ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజనీర్ల సమావేశంలో పట్టణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాకి వాటువ ప్రణాళికలో జరగవలసిన ఏర్పాట్లను గురించీ గ్రామ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాల విషయంలో ప్రాధాన్యక్రమం నిర్ణయించడం. ఈ కార్యక్రమాలకు కేంద్ర సంస్థల నిధులండి అందేవిధానం వంటి వివరాలను గురించి చర్చించారు ఈ సమావేశాన్ని ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీకిద్వాయ్ ప్రారంభించారు. ఆయన తమ ప్రసంగంలో కేవలం ఒక్క పట్టణ ప్రాంతాలలో సక్రమంగా నీటి సరఫరా సౌకర్యం కల్పించడానికి కనీసం రూపాయలు 1 000 కోటు కావాలనీ, 2 540 పట్టణాలు, నగరాలలో 1 200పట్టణాలు నగరాలకు మాత్రమే మెట్టుపంటి సౌకర్యం కల్పించారనీ, ఇక ఐదువ్వేల లక్షల గ్రామాలలో కనీసం 2 10 000 గ్రామాలలో నీటి సరఫరా సౌకర్యం లేదని అన్నారు

ఎస్.ఎస్.పి.సూచనకు స్వతంత్రపార్టీ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (పి.టి.ఐ)

శ్రీమతిఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని కూలద్రోయడమనే విషయంపై మొదట దృష్టిని కేంద్రీకరించాలనీ. ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపన కోసం కనీస కార్యక్రమాన్ని ఆ తర్వాతి రూపొందించుకోవచ్చునని పార్టీ మేనిఫెస్టులోని ప్రతిపక్షాలన్నిటికీ సంయుక్త సోషలిస్టు పార్టీ చేసిన సూచనను స్వతంత్ర పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న తోసిపుచ్చినది.

ఇది ఎంతమాత్రమూ వాస్తవికమైనదిగా కానోదని కార్యవర్గం అభిప్రాయపడినది.

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం ఆర్. మసానీ కార్యవర్గ సమావేశంలో జరిగిన చర్చలను విలేకరులకు తెలియచేస్తూ, తమ పార్టీలో కొందరు సభ్యులు ఎస్.ఎస్.పి వైఖరిపట్ల సుముఖంగా ఉన్నప్పటికీ ఆ సూచనను కార్యవర్గం తోసిపుచ్చినదని చెప్పారు

జనసంఘ కార్యదర్శి రాష్ట్ర పర్యటన

హైదరాబాదు, ఏప్రిల్ 12

అఖిలభారత జనసంఘ కార్యదర్శి పార్లమెంటుసభ్యుడు శ్రీ యస్వంత శర్మ ఈ నెల 17వ తేదీనుండి మూడు రోజులపాటు రాష్ట్రంలో పర్యటిస్తారు ఆయన బహిరంగ సభలలోనూ మహబూబ్‌నగర్, ఖమ్మం పట్టణాలలో జరిగే జిల్లా జనసంఘ మహాసభలలోను ప్రసంగిస్తారు.

శ్రీ యశవంత శర్మ నగరంలోజరిగే బహిరంగ సభలలోను, పుర ప్రముఖుల సమావేశాలలోను ఉపన్యసిస్తారు.

ఇబ్రాహీం పట్నం బాక్ డెవలప్ మెంటు ఆఫీసరుకు వీడ్కోలు

ఇబ్రాహీంపట్నం, ఏప్రిల్ 12

ఇబ్రాహీంపట్నం బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసరు శ్రీ చిత్తిపు బసిలీ ఐ ఎం ఎస్ పదవీబాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహించుకొని ఇబ్రాహీం పట్నం ఉపాధ్యాయ సంఘం వారు ఈ నెల 9వ ఆదివారం వీడ్కోలు సభ ఏర్పాటు చేసారు ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ గోపాలకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు వి నారాయణరెడ్డి జనార్దన రావు ప్రసంగించారు

శ్రీ చిత్తిపు స్థానానికి నూతన బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసరుగా వచ్చిన శ్రీ కె కృష్ణారావుకు సమావేశంలో స్వాగతం చెప్పారు.

డాక్టర్ రాజారావు స్మారక నాటక పోటీలు

విజయవాడ, ఏప్రిల్ 12

ప్రఖ్యాత రంగస్థల నటులు దర్శకులు కీ శేషులు డాక్టరు గరికపాటి రాజారావు స్మారకార్థం నెలకొల్పిన డాక్టరు రాజారావు స్మారక నాటక పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ రంగములో మే నెల 5,6,7 తేదీలలో నాటక, నాట్య, లలిత సంగీత పోటీలు నిర్వహించనుటకు నిర్ణయించారు. ఈ పోటీలలో ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతాలలోని అనేక నాటక సంస్థలు పాల్గొనవచ్చునని తెలిసినది. ఈ పోటీలలో గెలుపొందిన ఉత్తమ సంస్థలకు, ఉత్తమ నాటకరులకు పరుషేతర కథానాయకులు (కథానాయకులు) యిచ్చుటకు యీ దిగువ బహుమతులు (ప్రముఖ సినీ నటులు, దిగ్గజములు, అందించారు

నాటకములలో ఉత్తమ నటునకు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఉత్తమ నటికి శ్రీమతి జమున, ఉత్తమ ప్రదర్శనకు శ్రీ అదుర సుబ్బారావు ఉత్తమ ద్వితీయ ప్రదర్శనకు శ్రీ విమర్శనూదనరావు ఉత్తమ దర్శకునకు శ్రీ ఎపల సూర్యచంద్రరావు ఉత్తమ హాస్య నటునకు శ్రీ రాజాబాబు ఉత్తమరంగ అలంకరణకు శ్రీ సంపత్ కుమార్.

నాట్యములలో ఉత్తమ నటునకు శ్రీ హరినాథ్ ఉత్తమ నటికి కుమారి వాణిశ్రీ, ఉత్తమ ప్రదర్శనకు శ్రీ కుమ్మడి వెంకటేశ్వరరావు ఉత్తమ ద్వితీయ ప్రదర్శనకు శ్రీ పి ఎస్. రంగారావు, ఉత్తమ రచనకు శ్రీ చలం నిర్మాత శ్రీ రమణాచారి ఉత్తమ హాస్య నటునకు శ్రీ కాకరాల ఉత్తమ రంగ అలంకరణకు శ్రీ నటరాజ రామకృష్ణ

లలిత సంగీత యువకళ ప్రథమ బహుమతి శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు ద్వితీయ బహుమతికి శ్రీ బాలసుబ్రహ్మణ్యం (సినీగాయకులు) తోలిసుశీలలుయిచ్చుచున్నారు.

ఈ పరిషత్ నిర్వాహక సంఘానికి గౌరవ అధ్యక్షులుగా వుండుటకు పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు తమ సమ్మతి తెలిపారు.

ఈ పరిషత్ సందర్శకులలో భారతీయ నాటక సంఘం కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. కృష్ణగారికి, ఆంధ్ర నాటక రంగ చరిత్ర రచయించిన పినిసెట్టి శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తికి సన్మానము జరుపుటకు కూడా నిశ్చయించారు.

గుంతకల్లులో భారతీయ జనసంఘ్ బహిరంగ సభ

గుంతకల్లు ఏప్రిల్ 12

భారతీయ జనసంఘ్ బహిరంగ సభ రేపు మంగళవారం సాయంత్రం స్థానిక బస్సు స్టాండ్‌లో జరిగింది. జి

రాజేశ్వర్-సికిందరాబాదు

నేడే చూడండి

ఉదయం 11-00

సత్యహరిశ్చంద్ర

తా॥ ఎన్ టి రామారావు, రాజనాల, రేలంగి, ఎస్. వరలక్ష్మి, రాజశ్రీ వాణిశ్రీ

అపూర

13 14 15 16 తేదీలలో

రోజూ ఉదయం 11.30 ఆట

బాబూమూవీస్ వారి

"మంచిమనసులు"

(తెలుగు) (కొత్త ప్రింటు)

ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి రంగారావు, నాగభూషణం, సావిత్రి, జానకి, వాసంతి

రహత్

2వ వారం

ఉదయం 10-30 గం

మంచి మనసులు

ఎ. నాగేశ్వరరావు, ఎస్.వి రంగారావు నాగభూషణం, సావిత్రి, జానకి, వసంతి

అంజలి

రోజూ ఉదయం 10.30 ఆట

అన్నా తమ్ముడు

(తెలుగు)

తా॥ ఎన్ టి రామారావు, జగ్గయ్య, జానకి, రాజనులోచన, గిరిజ.

రేట్లు. 0-50, 1-00, 1-40, 1-80

కమల్-హైదరాబాద్

నేడే చూడండి

ఉదయం గం 11-00లకు

సతీసక్కుబాయి

తా॥ కృష్ణాంబ ఎస్. వరలక్ష్మి రమురామయ్య, రేలంగి

నేడే చూడండి

"మంచి మిత్రులు"

కృష్ణ, శోభన్ బాబు, నాగభూషణం, చలం, విజయనిర్మల గీతాంజలి.

అపూర

లాల్‌దర్వాజ హైదరాబాద్

రోజూ 3 ఆటలు:

3-30, 6-30, 9-30 గం.

నేడే చూడండి నేడే చూడండి

రోజూ 3 ఆటలు : 2-30, 6-00, 9-30

జాతీయవారి

అంతస్తులు

నిర్మాత వి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వం వి. మధుసూధనరావు

తా॥ నాగేశ్వరరావు, భానుమతి, కృష్ణకుమారి, జగ్గయ్య వగైరా

చిత్రాణి-సికిందరాబాద్

లక్ష్మి రిలీజ్

నేడే చూడండి

బ్రహ్మాండమైనఉత్సాహోలాపాలను కలిగిస్తున్న అద్భుతమైనచలనచిత్రం

వీనస్‌పిక్చర్స్ సమర్పించు

ఒలంపిక్ పిక్చర్స్

"దేవి"

(ఈస్ట్‌మన్ కలర్)

హీరోస్ సంజీవ్‌కుమార్, మాస్టర్ సూరజ్, మహమూద్.

దర్శకత్వం

వి. మధుసూదనరావు

సంగీతం

లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రాయల్ హైదరాబాద్ కృష్ణ (చార్మినార్)

తాజ్‌మహల్ మలేపల్లి కల్పన కవాడిగూడ

రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30

తీరందాజ్-గుల్బర్గా

—హన్సా పిక్చర్స్ రిలీజ్

ప్రభాత్-హైదరాబాద్

ఏప్రిల్ 14, 15, 16 తేదీలలో

ఉదయం 11-30 ఆటలు

'రాజా మలయసింహ'

(కొన్ని భాగాలు రంగులలో) (తెలుగు)

రంజన్, రాజనాల పద్మనాభం జానకి, రాజసులోచన.

డ్రీమ్‌ల్యాండ్

ఫోన్ 72437

నేడే విడుదల

ఆగాధంబబికిపాడు. దృష్టింపబడినాడు చివరికి తెడె పరోదము ఉలాసము చేయుచువాడైనాడు

"ప్రివిలేజ్"

PAUL JONES • JEAN SHRIMPTON

PRIVILEGE

TECHNICOLOR®

The John Heyman/Peter Watkins Production

A UNIVERSAL RELEASE

రోజూ 3 ఆటలు 3.30 6-0, 9-30

విజయవంతమైన 8వ సంయుక్తవారం

పదుణం, దురుణం, మర్మణ- మానవ హృదయాంతరాళాలలో జరిగే సంఘర్షణ తెరపై చిత్రీకరణ

ఇ.ఎమ్.సి.ఇ.ఆర్ పిక్చర్స్ (మద్రాసు)

సచాయి

ఈస్ట్‌మన్ కలర్

సంగీతం

శంకర్ జైకిషన్

కమ్మిక్‌పూర్, పూనాకా, సంజీవ్‌కుమార్, ప్రాణ్, జానీవాకర్, హెలెన్

స్కైలైన్

బషీర్‌బాగ్, హైదరాబాద్

సుధ

పాలిబండ, హైదరాబాద్

మనోహర్

సికిందరాబాద్

రోజూ 3-15, 6-30, 9-30

తిరుపతి మాయ

మోహన్ రఘువీర్ ప్రభాత్

బొరంగాబాద్ పర్బణి కాందేడ్

నేడే అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం

లత : ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు

సుధ : ఉదయం 11-00 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు, 4-00 నుంచి సాయంత్రం 6-00 వరకు.

అజంత: ఆటల సమయాలలో.

ఏప్రిల్ 16 గురువారం గొప్ప విడుదల

ఈనాటి మేటి నటుడు-రాజేష్‌ఖన్నా అద్భుతంగా ఇదివరకటి "ఇతిఫాక్" "ఆరాధన" వంటి గొప్ప చిత్రాలకు అదనంగా నేడు "దో రాస్తే"

రాజ్ ఖోస్లా

దో రాస్తే

RAJ KHOSLA'S DO RAASTE in EASTMANCOLOR

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత, దర్శకత్వం: రాజ్‌ఖోస్లా

పాటలు ఆనంద్ బక్షి

సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్

రాజేష్‌ఖన్నా, ముంతాజ్, బలరాజ్ సహాని, ప్రేమ్‌చోప్రా, కామినికౌశల్, వీణ. జూనియర్ మెహమూద్. మోహన్‌చోటి, జయంత్, బిందు.

లత ఎయిర్ కూల్డు హైదరాబాద్ సుధ పాలిబండ హైదరాబాద్ అజంత సికిందరాబాద్

16వ తేది గురువారం నుంచి 19వ తేది ఆదివారం వరకు

రోజూ 4 ఆటలు: 11-45, 3-00, 6-15, 9-30.

ప్రీమియర్ షో

ఏప్రిలు 15వ తేదిన రాత్రి 9-30 గంటలకు

లత టాకీసు-హైదరాబాద్

ప్రవేశపు రేట్లు: రు. 5/-, రు. 3/, రు. 2/-.

టికెట్‌లు రు. 3/- రు. 2/- లభ్యమగుచున్నవి.

లత పవరంగ్ అశోక్‌టాకీస్

షిండే సర్వత్ చార్ అండ్ కంపెనీ రిలీజ్

సమ్మె విరమణపట్ల నగర ఎన్.జి.వో.ల అసంతృప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 12(యు ఎన్ ఐ)

ఎన్.జి.వో.ల సంఘం కోర్కెలు అయినటువంటి ఎల్.డి.సి.లకు పేరేసులకు నిష్పక్షపాతమూలవేతనం పందిరూపాయలు ఇంటిఅద్దె అలవెన్సు, సిటీఅలవెన్సు మొదలైనవి తీసుకుండా సమ్మెను విరమించిరావడంవల్ల ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించడానికి వెంటనే ఎన్ జి.వో.ల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని సమావేశాన్ని ఏర్పాటుచేయాలని. ఎన్ జి.వో.ల రాష్ట్ర నాయకత్వాన్ని నగరశాఖ అభ్యర్థించింది.

ఎన్ జి.వో.ల నగరశాఖ కార్యవర్గం సమావేశమైంది. నాయకులు ఇరిపరిస్థితి హామీఇచ్చినట్లుగా ఉద్యోగ కోర్కెలు పరిష్కారం కోసంలలోగా సాధించడం పోయినటయితే తిరుతిరుపదవులకు రాజీనామాలు చేయాలని నగరశాఖ కార్యవర్గం రాష్ట్ర నాయకత్వాన్ని కోరింది.

ఇదిలావుండగా ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం అధ్యక్షులు బి. ప్రతిభా ఒకటనలో 17 రోజులుగా జరిగిన సమ్మెలో ప్రభుత్వ శాఖల డ్రైవర్లు, స్థానిక సంస్థల డ్రైవరు తదితరులంతా జేటు డ్రైవరు పాల్గొనడం సమ్మెయంగా ఉండటాన్ని అభినందిస్తూ వారి సమస్యలంవల్ల వారికి ఈ మాత్రం లాభాలైనా చేకూరగలిగాయని పేర్కొన్నారు

శాంతి భద్రతల పరిస్థితిపై చవాన్ అభిప్రాయం

పాట్నా జి. ఏప్రిల్ 12 యు ఎన్ ఐ

దేశంలోని శాంతిభద్రతల పరిస్థితి "ఆందోళనకరంగా" ఉన్నదని అయితే దానికి ప్రస్తుత ఆర్థిక సాంఘిక తీవ్రతలే కారణమని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ వై బి చవాన్ అన్నారు.

పట్నా విద్యార్థులలో కానవస్తున్న క్రమశిక్షణా రాహిత్యం, అసంతృప్తే ఈ "ఆందోళనకరమైన" పరిస్థితిలో భాగాలేనని ఆయన వివరించారు.

పత్రికా విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ శ్రీ చవాన్, ఈపరిస్థితికి కొన్ని జాతీయ విద్రోహకరశక్తులు కూడా కారణంకావచ్చునని తాను అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు

స్థానిక లెఫ్టినెంటు గవర్నరు అధికార నివాసగృహంలో ఈఇష్టాగోష్ఠి జరిగింది.

కాంగ్రెసులోని ఉభయవర్గాలూ సమీప భవిష్యత్తులో విక్యంకాలు అవకాశం ఉన్నదా? అని అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ ప్రస్తుతం అలాంటి అవకాశాలు ఏమీ కనబడడం లేదని అన్నారు.

ప్రాంతీయ స్థాయి రాజకీయ పార్టీల ఉనికివల్ల జాతీయ ప్రయోజనాలకు భంగకరంగా పరిణమించదా? అని అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ అలాంటి పార్టీల ఉనికి తప్పదని చెప్పారు. అయితే అవి మరింత విశాల దృక్పథాన్ని పెంపొందించుకుని జాతియోక్క బృహత్తర ప్రయోజనాల కోసం కృషి చేయాలని సంకుచిత ప్రాంతీయ ప్రయోజనాలను విస్మరించాలనీ శ్రీ చవాన్ వివరించారు.

పుర్తగీజ జైలు నుండి భారత స్వాతంత్ర్య యోధుడు తిలూ మస్కరానిహాస్‌ను విడుదల చేయించడానికి కేంద్ర ప్రభుత్వం సర్వవిధాలా కృషి సలుపుతున్నదని మరో ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవాన్ అన్నారు.

ప్రస్తుతం గోవాలో నిర్బంధంలో ఉన్న పుర్తగీజ పూజారి మాన్సేరియోను విడుదలచేస్తే దానికి బదులుగా మస్కరాని హాస్‌ను విడుదల చేయాలనుని పుర్తగీజ ప్రభుత్వం అన్నదా? అన్న ప్రశ్నను శ్రీ చవాన్ దాటవేశారు.

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదం గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి శ్రీ చవాన్ నిరాకరించారు.

'గోమతిక్' అనే దిన పత్రిక వారి నూతన భవనాలకూ, గోటరీ యంత్రాలకు ఆయన తిర్వాతి ప్రారంభోత్సవం చేశారు ఆరోగ్యకరమైన పత్రికా సంప్రదాయాలను అనుసరించాలని వార్తలను యథాప్రకారంగా, ఏ విధమైన మినహాయింపులు లేకుండా ప్రచురించాలని పత్రికా రచయితలకుఆయన ఉద్బోధించారు.

గోవా ముఖ్యమంత్రి శ్రీడి బాందోడ్కర్ కూడా ప్రసంగించారు. పత్రికల ద్వారా ప్రజా జీవితానికి సంబంధించిన వివిధాంశాలను గురించి ప్రజలకు వివరించాలని ఆయన తమ ప్రసంగంలో అన్నారు.

మేనేజిమెంటు ప్రయోజనాలకన్నా పత్రికలవారికి ప్రజల ప్రయోజనాలపట్ల అధిక శ్రద్ధ ఉండాలని ఆయనఅన్నారు.

సుధ

ఏప్రిల్ 13, 14, 15, 16 తేదీలలో ఉదయంఆట రోజూ 11-00గంటలకు

అన్నపూర్ణావారి:

చదువుకున్న అమ్మాయిలు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, హేమలతి, పద్మనాభం, కపలకుమారి

7వ సంయుక్త వారం

శ్రీత్యాగరాజ గోవాన్నాపాదంచే సంచలన చిత్రం

జగదలక్ష్మి ఆర్ట్సు సమర్పించు

"తాలిబొట్టు"

కృష్ణ, విజయనిర్మల కృష్ణంరాజు, విజయలలిత రాజబాబు, రమాప్రభి, సాక్షిరంగారావు, గాయత్రి, కుమారి.

జ్యోతిలక్ష్మి

సాగర్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

సరోజ్-ఇబ్రహీంపట్నం

పూజా రిలీజ్

PLAZA

ఫోన్ 73655

రేపే విడుదల

2 రోజులు మాత్రమే

"గొప్ప గూఢచారి చిత్రం"

యస్.జి.ఆర్ సమర్పించు

సీక్రెట్ ఫైల్ ఆఫ్ సోల్ మర్డర్డ్

(కలర్)

తా॥ డేవిడ్ గూర్‌లుమ్ వగైరా

రోజూ 3 ఆటలు:

3.30, 6-30, 9-30.

హెచ్చు తిరుగుళ్లకు అడ్వాన్సు బుకింగ్ కలదు

—:(x):—

నేడు ఆఖరు రోజు

"ది ఫన్నియస్ట్ మ్యాన్ ఇన్ ది వరల్డ్"

7వ సంయుక్త వారం

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-30, 9-30

రీగల్ - ఖైరతాబాద్

రోజూ 3 ఆటలు: 3.00, 6-30, 9-30.

మరియు

లక్ష్మి పరంగల్ రమేష్ నిజామాబాద్

వెంకటలక్ష్మి-ఖమ్మం

ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

విజయవంతమైన 12వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

పద్మనాభం సమర్పణ

రేఖా-మురళీ-పద్మప్రసన్న

కథానాయిక మొల్ల

ఆత్మగౌరవానికి-కాపుకాయడానికి

దర్శకత్వం-బి. పద్మనాభం



కృష్ణ, విజయనిర్మల కృష్ణంరాజు, విజయలలిత రాజబాబు, రమాప్రభి, సాక్షిరంగారావు, గాయత్రి, కుమారి.

జ్యోతిలక్ష్మి

సాగర్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30

సరోజ్-ఇబ్రహీంపట్నం

పూజా రిలీజ్

దీపక్-హైదరాబాద్ సెలెక్-బోల్లారం

అశోక్-మహబూబ్‌నగర్ మొహియుద్దీన్-సంగారెడ్డి

విజయవంతమైన 6వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30



బసంత్-హైదరాబాద్

రాజరాజేశ్వరి వరంగల్ అశోక్ నిజామాబాద్ శ్రీనివాస్ ఖమ్మం

నేడే చూడండి నేడే చూడండి

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

బసంత్-హైదరాబాద్

వెంకటేశ హైదరాబాదు అంజలి సికిందరాబాదు శ్రీ దుర్గాకళామందిర్ వరంగలు

విజయవంతమైన 4వ సంయుక్తవారం

ప్రవీణాపిక్చర్స్

పెళ్లిసంబంధం

రచన చక్రపాణి

కె.వరప్రసాదరావు

నిర్మాత బి.విశ్వనాథం

అశోక్-(హైదరాబాద్) రోజూ 3 ఆటలు; 2-45, 6-15, 9-30

అలంకార్-(సికిందరాబాద్) రోజూ 3 ఆటలు, 2.30, 6-30, 9-30

మరియు నవీన్-వరంగల్ ప్రభాత్-నిజామాబాద్ —ఉషా రిలీజ్

ప్రేక్షకుల కోర్కెపై

16-4-70 గురువారంనాడు గొప్ప ప్రారంభం

రజతోత్సవం జరుపుకొన్న

వీనస్ పిక్చర్స్ వారి

"ఎత్తి రానుక"

దర్శకత్వం: శ్రీధర్ సంగీతం: ఎ.ఎమ్. రాజా

ఎ. నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, బి. సరోజాదేవి, కృష్ణకుమారి.

బసంత్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2.30, 600, 9-30

అక్రమ అరెస్టులకు నిరసనగా వరంగల్‌లో హరాళ్

వరంగల్, ఏప్రిల్ 12 (పి టిఐ.)

ప్రముఖ వర్తకుడు, జిల్లా ప్రజాసమితి కోశాధికారి, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ భూపతి కృష్ణమూర్తిని, ఆఫీసు కార్యదర్శి అర్జునై జింగ్ కార్యదర్శులను మరి కొంతమంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసినందుకు నిరసనగా నగర ప్రజాసమితి పిలుపును పురస్కరించుకొని నిన్న వరంగల్‌లో బంద్ విజయవంతంగా జరిగింది.

నగరంలోని దుకాణాలను గ్రేండ్ మార్కెట్‌తో సహా మూసివేసిన ఫలితంగా వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయింది.

పోలీసులు అక్రమ అరెస్టులు జరిపి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ప్రజాసమితి జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమరావు విమర్శించారు.

బంద్‌లో పాల్గొని విజయవంతం చేసినందుకు నగర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సింథటిక్ డ్రగ్స్ కార్మికుల సమ్మె పట్ల సానుభూతి

హైదరాబాద్, ఏప్రిల్ 12

హిందుస్తాన్ ఏంటిబాటిక్స్ కార్మిక సంఘ కార్యవర్గ సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్.బి. గిరి అధ్యక్షత వహించారు.

కార్మిక వ్యవహారాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింథటిక్ ఫ్యాక్టరీ సమ్మె విషయంలో అవలంభిస్తున్న వైఖరిని వారు విమర్శించారు. కార్మికులను అనేక బాధలకు గురిచేస్తూ, ఔషధాల ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తున్న కింద పని కార్మిక వ్యతిరేక చర్యలను వారు తీవ్రంగా ఖండించారు.

సర్కార్లు కిష్టసంఘాలను అర్థంచేసుకొని వారి సమస్యలను త్వరితగా పరిష్కరించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు.

సమ్మె చేస్తున్న కార్మికులకు సానుభూతి సూచకంగా 116 రూపాయల విరాళాన్ని వారు ప్రకటించారు.

వరంగల్ జిల్లా ఎన్.జి.వోల గృహ నిర్మాణ సంస్థ

వరంగల్, ఏప్రిల్ 12

వరంగల్ జిల్లా ఎన్.జి.వోల (తెలంగాణ) సహకార గృహ నిర్మాణ సంస్థ కార్యవర్గ సమావేశం ఈ నెల 5 తేదీన జరిగింది. శ్రీ ఆర్. జనార్దన్‌రావు అధ్యక్షత వహించారు.

కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారిని ఎన్నుకున్నారు. వీరు రెండు సంవత్సరాలపాటు అధికారంలో ఉంటారు.

అధ్యక్షుడు శ్రీ కె. వీరాస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎమ్. సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ ఎమ్ మల్లయ్య కోశాధికారి శ్రీ వి. సురేందర్. డైరెక్టర్లు శ్రీయుతులు ఎన్ జగన్‌మోహన్ రావు, పి. సత్తిరెడ్డి, ఆర్. దిలీప్‌సింగ్, బి వెంకటయ్య, కె హనుమంతరావు.

సైదాబాదు కాలనీ చౌక ఇళ్ళవాసుల సంఘ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 12

సైదాబాదు కాలనీలోని చౌక ఇళ్ళవాసుల సంఘ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ జి. బాలకృష్ణ ఉపాధ్యక్షుడు శ్రీ బాలరాజు కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి సహాయ కార్యదర్శి సభ్యులు అహ్మద్ హుసేన్ కోశాధికారి శ్రీ కె. ఆర్. పద్మారావు.

బొరంగాబాద్ రైల్వే హోటల్ యాజమాన్యం మారే అవకాశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

బొరంగాబాద్‌లోని రైల్వే హోటల్‌ను యాత్రా సౌకర్యాల అభివృద్ధి కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవటం దని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ హోటల్‌ను టూరిజం శాఖ ఆధీనంలో ఉన్న యాత్రా సౌకర్యాల అభివృద్ధి కార్పొరేషన్‌కు అప్పగించాలన్న నిర్ణయం ఇదివరకే జరిగినట్లు తెలుస్తున్నది

పూరీ, రాంచి పటణాలలోని రైల్వే హోటళ్ళను మట్టుకు రైల్వే వారి ఆధీనంలోనే ఉంచాలని నిర్ణయం జరిగింది.

80 వేల బస్సుల నిర్మాణానికి ప్రభుత్వ లక్ష్యం

జైపూర్, ఏప్రిల్ 12 (పి టి ఐ)

కాలుగవ, అయిదవ ప్రణాళికా కాలంలో 80 వేల బస్సులను, 2 లక్షల 46 వేల మోటారు ట్రక్కులను ప్రభుత్వం ఉత్పత్తి చేయ సంకల్పించినట్లు ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రోడ్డు రవాణా సంస్థల 16వ వార్షిక సదస్సును ప్రారంభోత్సవం చేస్తూ కేంద్ర రవాణా, షిప్పింగ్ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి శ్రీ కోత రఘురామయ్య తెలిపారు 1974 నాటికి లక్షా పదిహేను వేల బస్సులు, పదహారు వేల ట్రక్కులు తయారుచేయాలని ఆయన అన్నారు

అయితే ఈ పథకాన్ని చేపట్టేందుకు బస్సుల తయారీకి నాలుగు వందల కోట్ల రూపాయలు, ట్రక్కుల తయారీకి 1300 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమని ఆయన అన్నారు.

1974 నాటికి ప్రభుత్వ రంగంలో ప్రయాణీకుల బస్సులు, 50 వేల దాకా ఉండవచ్చునని, రవాణా విభాగం మాత్రం చాలా వరకు ప్రయివేటు రంగానికే ఉండాలదని ఆయన అన్నారు.

ప్రయాణీకులకు సంతృప్తిని కలిగించే విధంగా ప్రభుత్వ రంగంలోని రోడ్డు రవాణాశాఖ బస్సులు నడిపించాలని ఈ సంస్థలకు ఆయన సలహా ఇచ్చారు.

అగరువత్తులకు విదేశాలలో గిరాకీ

బొంబాయి, ఏప్రిల్ 12 (యు.ఎన్.ఐ)

గత రెండు సంవత్సరాలలో విదేశాలకు అగరువత్తుల ఎగుమతి 60 శాతం దాకా పెరగడానికి ప్రధానంగా హిప్పీలు, బీటిల్సు బాధ్యులు ముఖ్యంగా ఐరోపా దేశాలకు ఈ ఎగుమతులు జరిగాయి

మాలిక రసాయనిక వస్తువులు, ఔషధాలు, సబ్బుల ఎగుమతుల ప్రోత్సాహక మండలి ప్రతినిధి ఒకరు నేడు యు.ఎన్ ఐ విలేఖరితో మాటాడుతూ విదేశాలలో అగరువత్తులపట్ల వ్యామోహం పెరగడానికి ప్రధాన కారణం భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను నూరింపాలన్న ఆధునిక తత్వం కారణమని అన్నారు.

పలితంగా 1967-68 సంవత్సరంలో 60 లక్షల రూపాయల అగరువత్తులు ఎగుమతి కాగా 1968-69కి అది 17 లక్షల రూపాయలదాకా పెరిగింది. 1969-70 సంవత్సరంలో ఈ అంకెకోటి రూపాయలను దాటగలదని అంచనా.

హిప్పీ సంస్కృతికి నిలయమైన అమెరికాలో అగరువత్తులకు గిరాకీ అధికంగా వున్నది. 1969-70 సంవత్సరంలో అమెరికా 30 లక్షల రూపాయల విలువగల అగరువత్తులను మన దేశం నుండి దిగుమతి చేసుకున్నది అగరువత్తులకు గిరాకీ ఎంత ఎక్కువగ ఉన్నదంటే అక్కడ వున్న ఒక సానిః భారతీయ వ్యాపార కంపెనీ బాగా లాభాలు ఆర్జిస్తున్నది

బ్రిటన్‌లో కూడా యువతరంవారూ "పుష్పాధికారి" సంస్కృతికి సంబంధించినవారు అగరువత్తులంటే బాగా మోజు పడుతున్నారు నాలుగు లక్షల రూపాయల విలువగల అగరువత్తుల్ని వారు 1969 70 సంవత్సరంలో ఖరీదు చేశారు.

గుంటూరులో లయన్స్ మాంటిస్సోరి స్కూల్ వార్షికోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 12

బాలానంద కేంద్ర ఆధ్వర్యాన లయన్స్ మాంటిస్సోరి పాఠశాల ఏడవ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ ఎమ్. రాధాకృష్ణమూర్తి పతాక ఆవిష్కరణ జరిపారు. దేశ నాయకుల చిత్రపట ఆవిష్కరణ చేసారు

దేశవాసుల గొప్పతనం, దేశానికై వారు చేసిన త్యాగాలు వివరిస్తూ శ్రీ రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు

ఈ సందర్భంగా సాయం కాలం ఏర్పాటు చేసిన సభకు శ్రీ ఎస్. ఎస్. ఆర్, పంతులు అధ్యక్షత వహించారు. చిన్నపిల్లల విచిత్ర వేషధారణలతో సభా ప్రారంభం జరిగింది

విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఉపాధ్యాయులు పాఠశాలలలో విద్యార్థులకు బోధించే పద్ధతులు విపులంగా వివరిస్తూ శ్రీ బి సోమయాజులు, శ్రీ జె. కృష్ణమూర్తి ప్రసంగించారు.

అంతకుముందు ప్రధానోపాధ్యాయిని కుమారి ఎ. విజయలక్ష్మి పాఠశాల వార్షిక నివేదిక చదివారు

అనంతరం వినోద కార్యక్రమాలు జరిగాయి

శ్రీమతి జాంపూడి హైమవతి బహుమతి ప్రదానం చేసారు.

కార్యదర్శి శ్రీ బి కె వి విశ్వేశ్వరి రావు వందన సమర్పణ చేసారు.

బాలానంద కేంద్రం

బాలానంద కేంద్రం ఆధ్వర్యాన జరుగుతున్న మాంటిస్సోరి పాఠశాల, బ్రాడీపేటశాఖ అమ్మవార్షికోత్సవం ఇటీవల జరిగింది. స్థానిక న్యాయవాది శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణమూర్తి పతాక ఆవిష్కరణచేసారు. విద్యార్థుల తల్లిదండ్రులు బహుమతి గ్రహించిన దేశ నాయకుల చిత్రపటాల ఆవిష్కరణ జరిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్షికోత్సవ సభకు ఎ. సి కళాశాల లెక్చరర్ శ్రీమతి సుశీలామహంతి అధ్యక్షత వహించారు.

విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులేకాక తల్లిదండ్రులుకూడా బాధ్యత వహించవలసిందిగా పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కొంపల్లి నాగేశ్వరరావు, శ్రీమతి పి. విజయలక్ష్మి తమ ప్రసంగాలలో కోరారు.

అంతకుముందు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి. సంజీవమ్మ పాఠశాల నివేదిక సమర్పించారు.

పాఠశాల అభివృద్ధి, ఉపాధ్యాయుల శ్రమ, విద్యార్థుల క్రమశిక్షణలను అధ్యక్షోపన్యాసంలో శ్రీమతి సుశీలా మహంతి కొనియాడారు.

వివిధ కార్యక్రమాలలోని విజేతలకు పనితనకాన్ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్. ఎస్. సుబ్బాయమ్మ బహుమతులు ప్రదానం చేసారు.

కార్యదర్శి శ్రీ బి. కె. విశ్వేశ్వరి రావు వందన సమర్పణ చేసారు

రిజర్వుబ్యాంకు ఉద్యోగుల నిరసన ప్రదర్శన

హైదరాబాదు, ఏప్రిల్ 12 (యు. ఎన్. ఐ)

క్యాషు విభాగంలో 3వ తరగతి ఉద్యోగుల కార్యభారాన్ని పెంచుతూ బ్యాంకు మేనేజిమెంటువారు తీసుకున్న చేసబటు చర్యపట్ల తీవ్రమైన నిరసనను తెలియజెయ్యడానికి రిజర్వు బ్యాంకు ఉద్యోగులు నిన్న బ్యాంకు ఆవరణలో నిరసన ప్రదర్శనలను జరిపారు.

ప్రదర్శకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సహాయకార్యదర్శి శ్రీ వి భాస్కరరావు ఈ విషయంలో పట్టుదలలు పెంచుకొని కార్మిక అశాంతిని గట్టుగొటవద్దని బ్యాంకును హెచ్చరించారు కోర్కెల పత్రంమీద జరుగుతున్న సంప్రదింపులు మేనేజిమెంటు వారి మొండి వైఖరివల్ల సంబంచి పోయేదశకు చేరుకున్నాయని ఆయన అన్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లో శ్రీరామ జయంతి ఉత్సవాలు

హైదరాబాదు, ఏప్రిల్ 13

దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ కృష్ణానందాశ్రమంలో ఈ నెల 11వ ప్రారంభమైన శ్రీరామ జయంతి ఉత్సవాలు 15వ తేదీవరకు జరుగుతాయి ఈ సందర్భంలో నిత్యం ఉదయం నామసంకీర్తన ధ్యానం అర్చన గీతా పారాయణ సాయంత్రం నామ సంకీర్తన, అర్చన ఆధ్యాత్మ రామాయణ ప్రవచనం కొనసాగుతున్నాయి

ఎడ్లబండ్లను లారీ ఢీకొన్న ఫలితంగా ఇదరి మృతి

(ఆంధ్రభూమి విశేష)

నిజామాబాద్, ఏప్రిల్ 12

బోధన్ సమీపంలో చౌరుకు తీసుకొని వస్తున్న రెండుఎడ్ల బండ్లను ఒక లారీ ఢీకొన్న ఫలితంగా బండి మనిషి వెంటనే చనిపోయాడు.

బండికి కట్టిన దున్నపోతు కూడా చనిపోయింది. తీవ్రంగా గాయపడ్డ మరొకవ్యక్తి ఆసుపత్రిలో మరణించాడు.

బోధన్ పోలీసువారు కేసు రిజిస్టరు చేసారు

దేశంలో నిరుపేదల సంఖ్య 70 శాతానికి పెరిగినట్లు ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 13 (యు ఎన్. ఐ)

1960-61, 1967-68 సంవత్సరాల మధ్యకాలంలో దేశజనాభాలో "నిరుపేదల" సంఖ్య 52 నుండి 70 శాతం వరకు పెరిగినట్లు రిజర్వు బ్యాంకు ప్రచురించిన జనవరి నెల బులెటిన్‌లో ప్రచురించిన ఒక పత్రం ద్వారా తెలిసింది

గతంలో ఆదాయాన్ని బట్టి పేదరికాన్ని లెక్కించేవారు. కాని ఈ సారి వినియోగాన్నిబట్టి పేదరికాన్ని లెక్కించారు.

ఆదాయం పద్ధతులలో అనేక లోపాలున్న దృష్ట్యా సమాజంలో హెచ్చు తగ్గుల స్థాయిని ఆదాయం లోని తేడాల ప్రకారం నిర్ణయించటం సరియైనది కాదనిబులెటిన్‌లో పేర్కొన్నారు

"భారత దేశంలో పేదరికం, అసమానతలు. జీవనస్థాయి" అనే పేరిట ఈ పత్రాన్ని ప్రచురించారు. ఆర్థిక శాఖకు చెందిన శ్రీ పి డి ఓఝా దానిని తయారు చేసారు.

గ్రామీణ ప్రాంతాలలో 1960-61లో నిరుపేదల సంఖ్య 18 కోట్ల 40 లక్షలు కాగా 1967-68లో ఈ సంఖ్య 28 కోట్ల 90 లక్షలు ఉన్నది ఈ మధ్యకాలంలో ఆహారం కొంతకి అధికం కావటంవల్ల నిరుపేదల సంఖ్య పెరిగిపోయింది.

1960-61లో నెలకు 18 రూపాయలలోపు ఆదాయంగల వారిని నిరుపేదలు క్రింద లెక్కించారు అయితే 1967-68లో నెలకు 40 రూపాయల రెండు పైసల కంటే తక్కువ ఆదాయం ఉన్న వారిని నిరుపేదలుగా లెక్కించారు. నిర్ణీత ప్రమాణాలకన్న తక్కువ స్థాయి ఆహారం మాత్రమే వారికి లభించటం ఇందుకు కారణం.

ఈ నెల 28 నుండి ఒంగోలుక్రిష్ణా జిల్లాల్లో రాజకీయ మహాసభలు

నిజలింగప్ప రానున్నట్టు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 12 (యు ఎన్ ఐ)

ఈ నెల 28,29 తేదీలలోఒంగోలు, కృష్ణా జిల్లాలలో జరగనున్న రాజకీయ సభలకు ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎస్. నిజలింగప్ప, శ్రీ సి బి. గుప్త హాజరవుతారు

శ్రీ ఎస్. సంజీవరెడ్డి, శ్రీ మతి తారకేశ్వరి సిన్హా, శ్రీ పి. వెంకటసుబ్బయ్య ఈ సభలలో ప్రసంగిస్తారు.

29వ తేదీన గుంటూరులో జరిగే బహిరంగ సమావేశంలో కూడా వారు ప్రసంగిస్తారు

ఒంగోలు జిల్లాలోని మారికాపూర్, కృష్ణా జిల్లాలోని గుడివాడలలో సమావేశాలు జరుగుతాయి.

కరీంనగరులో ప్రథమ పురావస్తు ప్రదర్శన భవనం

కరీంనగర్, ఏప్రిల్ 12

పురావస్తు ప్రదర్శన భవనాన్ని గాంధీజయంతి మ్యూజియం కమిటి సమావేశంలో జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.వి. సుబ్రహ్మణ్యం పురావస్తుశాఖ డైరెక్టర్ శ్రీ షహీద్ ఖాన్‌కు అప్పగించారు.

ఈ భవన నిర్మాణానికి 60 వేలరూపాయలు ఖర్చుచేసినట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ సత్యనారాయణ అన్నారు.

భవనాన్ని ఇంతత్వరలో నిర్మించినందుకు ఇంజనీర్లను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో పురావస్తు ప్రదర్శన భవన నిర్మాణం ప్రథమంగా నిర్మించుకొన్న ఘనత రాష్ట్రం మొత్తంలో కరీంనగర్ జిల్లాకే దక్కిందని శ్రీ షహీద్ ఖాన్ ఈ సందర్భంలో మాటాడుతూ అన్నారు

సికిందరాబాదు ప్రజాసమితి అధ్యక్షుని ఎన్నిక

సికిందరాబాద్, ఏప్రిల్ 12

తెలంగాణా ప్రజాసమితి సికిందరాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ నాగం కృష్ణ తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నేడు జరిగిన తెలంగాణా ప్రజాసమితి సికిందరాబాద్ శాఖ సమావేశం సమితి కార్యవర్గాన్ని సభ్యులను నియమించే అధికారం సమితి అధ్యక్షునికి ఇచ్చింది

అంతకు ముందు సమావేశ సభ్యులు కేంద్ర ప్రజా సమితి రూపొందించిన మూడు దశల కార్యక్రమాన్ని చర్చించి జయప్రదం చేయడానికి నిర్ణయం గైకొన్నారు

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల సమావేశం

విశాఖపటణం, ఏప్రిల్ 12 (పిటిఐ)

నాలు దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్ల సమావేశం ఆంధ్రవిశ్వవిద్యాలయ ఆవరణలో నిన్న సాయంత్రం ప్రారంభమైంది.

రెండవరోజు జరిగే సమావేశాలకు నాలు దక్షిణాది రాష్ట్రాల విశ్వవిద్యాలయాల 11 మంది వైస్‌ఛాన్సలర్లు హాజరు అవుతున్నారు.

ఈ సమావేశంలో బోధనా భాష, విశ్వవిద్యాలయ విద్యాసంస్థల నిర్వహణలో విద్యార్థులు పాల్గొనడం పరీక్షలలో ప్రవేశ పెట్టవలసిన సంస్కరణలను చర్చించుతారు

నిన్న ఈ సమావేశం గంటసేపు జరిగింది ఎట్టి నిర్ణయాలను నిన్న తీసుకోలేదు

ఐదవ ఉక్కు ఫ్యాక్టరీకి అనువైన స్థలాలు

కేంద్రానికి ఒరిస్సా మెమొరాండం

భువనేశ్వర్, ఏప్రిల్ 12 (యుఎన్ఐ)

ఐదవ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించడానికి సుందర్‌గర్‌లోని బోనాయ్, కెవొన్‌జార్‌లోనివి అనువైనవి అని ఒరిస్సా ప్రభుత్వం కేంద్ర ఉక్కు భారీపరిశ్రమల మంత్రిత్వశాఖకు అందచేసిన మెమొరాండంలో ఒరిస్సా ప్రభుత్వం సూచించినది,

ఒరిస్సా పరిశ్రమలమంత్రి హరిహర్ పటేల్ ఈ రెండు స్థలాల విశేషాలను తెలిపారు. ఒరిస్సా వెనుకబడిన రాష్ట్రమైనా ముడి, ఇనుము, సున్నపురాయి, బాక్సైట్, క్వార్టజైట్ ఖనిజాలు పుష్కలంగా కలవని ఆయనఅన్నారు. ఒరిస్సాను పారిశ్రామికంగా అభివృద్ధి పరచడానికి ఈ ఖనిజాలను వినియోగించుటకై తేవాలని శ్రీ హరిహర్ పటేల్ అన్నారు.

వివాహములకు
ప్రత్యేకంగా కొత్తగా వచ్చింది
దయచేయండి:
నీలకంఠం సర్సింలు
బట్టల దుకాణం:
సుల్తాన్ బజార్ - హైదరాబాద్
ఫోన్: 41907
(A.A.)

మీ తలవెంట్రుక కన్న పలుచనిది మీ ఆలోచనకు ఏ దయినా తట్టునా?
మీకు తట్టని యెడల జి. ఇ. బల్బులో పల చూడండి!
కాయిల్డ్ కాయిల్ బల్బులో వంచూడండి-పోవని తీగతం వెంట్రుక కన్న చూపునిచ్చే కనగిగ కనుపించును. కాని ఇది నిజము కాదు. అసలు విషయమేమనగా, ఇది మీ తంతెంట్రుక కన్న పలుచనిది- ఇది-019 మిలీమీటర్ల మ్యాత్రమే దళసరి కలిగినది. కాయిల్డ్ కాయిల్ నెమ్మ దిగాలాగిన 640-018 మిలీమీటర్ల తరుగు పాగును. అది ఎక్కడనయినా 1% వలయపాయిన, బల్బునకు చేయుకాంతి (తేజితము) 25% తగ్గి పోవును. అందునేక మాంబల్బులు తొందరపుకుండ చేయుబడినవి, మీకు కావలసినవి, వరలో దొరకును, ఎదకాంతి మన్నుమ.
అందుచేత మీరు ఇంకొక దపాలాల్బులు కొన పోవునప్పుడు-జి.ఇ.వారి బల్బులకొనండి.
GENERAL ELECTRIC
ప్రభుత్వమువారి ఎత్తుగడి నుబుల తయారుచేయబడినవి
ఈ ఇండస్ట్రీస్ (ప్రైవేట్ మార్క్స్ ఆఫ్ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ, యు.ఎస్.ఎ
ఇంటర్నేషనల్ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్ ట్రేడుమార్కు రూలు
జి ఇ. లాంపులకు అనుమతి పొందిన డీలరు:
పాపట్ జమాల్ అండ్ సన్స్, పిద్దియంబర్ బజార్, హైదరాబాద్.

మీరు సిమెంటు కొనేటప్పుడు దేనికి ఎక్కువ ప్రాముఖ్యతను ఇస్తారు?
నాణ్యతకే
నాణ్యమైన సిమెంటు తయారు చేయు విషయములో ఏసిసి ఎంతో ఎక్కువ శ్రద్ధ తీసుకొంటారు. 50 ఏళ్ళకు ముందు ఉత్పత్తి ప్రారంభించిన ఏసిసి భారతదేశములో సిమెంటు ఉత్పత్తిలో మార్గదర్శకులు. సిమెంటు ఎంతో నాణ్యమైనదిగా ఉండునట్లు ఏసిసి అనేక కట్టుదిట్టములు చేసినారు. ఏసిసి పరిశోధన శాలలలో ప్రతి గంట, సిమెంటు ఉత్పత్తిచేయు ప్రతి దశలో ఎన్నో పరిశోధనలు జరుపబడుతాయి. కలకత్తా మరియు బొంబాయి నగరాలలో ఉన్న గవర్నమెంటు టెస్ట్ హౌస్‌లలో సిమెంటు విధిగా పరీక్షింపబడిన పిదప, దాని నాణ్యతకు సర్టిఫికేటు ఈయబడుతుంది. పైగా, ఏసిసి యొక్క సెంట్రల్ రీసెర్చ్ స్టేషనులో వారు ఉత్పత్తి చేయు వస్తువులన్ని కఠిన పరిశోధనలకు గురి చేయబడుతాయి. నిర్ణీత ప్రమాణములకంటే ఈ వస్తువులు ఎక్కువ శ్రేష్ఠమైనవిగా ఉండేటట్లు ఎంతో జాగ్రత్త తీసుకొనబడుతుంది.
ప్యాకింగ్: ఏసిసి సిమెంటు గోనెలలో వేయబడి, ఫాక్టరీ వదలక ముందు ప్రతి గోనె కచ్చితంగా 50 కిలోగ్రాములు ఉండేటట్లు జాగ్రత్త తీసుకొనబడుతుంది.
గ్యారంటీ: సాటిలేని అనుభవము, సాంకేతిక నైపుణ్యత, నష్టబడిన పేరు ప్రతిష్ఠల మీద ఆధారపడి తమ వస్తువుల విషయము ఏసిసి హామి ఇస్తున్నారు.
ఉచితంగా సాంకేతిక సహాయము: ఏసిసి సాంకేతిక సంస్థయైన ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తన స్థానిక ఆఫీసుల ద్వారా దేశమంతటా సర్వీసు సదుపాయములు కల్పిస్తున్నది. ఈ ఆఫీసులలో సిమెంటు మరియు కాంక్రీటు యొక్క ఉపయోగ విషయములో సాంకేతిక సర్వీసు, నిపుణుల సలహా ఉచితంగా లభించును.
PORTLAND CEMENT
ACC
20 BAGS TO A TONNE
ACC
ఈ గుర్తుతో నాణ్యమైన సిమెంటు మీ హామీ
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహమత్ బిల్డింగ్ 66 ఏ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఆకాశవాణి — మంగళవారం 14-4-1970

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)
62.50 మీ (4800 కిలోహెర్జ్)
ఉ॥ 6-30 నుండి 7-45 వరకు
42.02 మీ 7140 కిలోహెర్జ్)
ఉ॥ 8-00 నుండి 9-00 వరకు
30.86 మీ (9720కిలోహెర్జ్)
మ॥ 12-30 నుండి 2.30 వరకు
62.50 మీ (4800 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు
ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తి రంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ పలె 7 45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-15 ఆంగ్లములో వార్తలు 8-30 విజయవాడ పలె 9-00 వాతావరణసూచన, ప్రసారి సమాప్తి.
మ॥ 12.20 హిందీపాఠము 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పనితావాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసారి సమాప్తి.
సా॥ 5-55 ప్రసారి విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్రమే 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 పద్యపఠనం 7-30 లలిత సంగీతం 7-45 వాగ్గాన వాహిని 8-00మీరుకోరినపాటలు 8-30 లయవిన్యాసం పుచ్చా సుబ్బారావు 8-45 చేదూరి వరసీహారావు వీణ 8-45 హిందీలో వార్తలు కడప విశాఖపటణాలమాత్రమే 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 భారతి భారతి 9-30 నాటకప్రహసనం నాటకి (విజయవాడనుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసారి సమాప్తి.

కడప

333.3 మీ 900 కిలోహెర్జ్)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు
(శ్రీనివాసులు మాత్రము
సా॥ 5-55 నుండి రా॥ 11-05 వరకు

విశాఖపట్నం

322.0 మీ 930 కిలోహెర్జ్
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

హైదరాబాదు-బి

217.4 మీ (1380 కిలోహెర్జ్)
ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సుప్రభాతం సంగీత్ 7-00 కె. ఎమ్. డొమింగో: పయొలిన్ 7-30 ప్రసారి సమాప్తి.
మ॥ 2-00 లాల్ గిరిజ తిబ్బా 2.10 ఉర్దూలో వార్తలు 2-20 లాల్ గిరిజ తిబ్బా 2-30 స్త్రీల కార్యక్రమము (హిందీ) 3-00 ప్రసారి సమాప్తి.
రా॥ 8-00 పంత్ నారాయణ్ తీర్థకే జీవన్ చరిత్ర 8-15 రేడియో వార్తా ప్రసారం 8-25 లాల్ గిరిజ తిబ్బా 8-35 ప్లాన్ మెంటులో నేడు 8-45 హిందీలో వార్తలు 9-00 చిత్రపటి పి 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 కె. ఎమ్. డొమింగో పయొలిన్ 10-30 జనగణమన ప్రసారి సమాప్తి.

విజయవాడ

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారి విశేషాలు 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సుప్రభాతం 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎమ్. గోపాలాచారి 7-45 సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 హిందీలో వార్తలు 8.15 ఆంగ్లములో వార్తలు 8-30 పేదల సుబ్బలక్ష్మి పయొలిన్ 9-00 ప్రసారి సమాప్తి.
మ॥ 11-45 చిత్రతరంగిణి 12-00 ఎమ్. గోపాలచారి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 తమిళపంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన 2-01 నజాత్ అలీఖాన్, సలామత్ అలీఖాన్ 2-30 ప్రసారి సమాప్తి.
సా॥ 5-30 పేదల సుబ్బలక్ష్మి, పయొలిన్ 5-55 సానిః ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 పురాణ కాలక్షేపం (భారతమునుండి) 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 కల్పలతి 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 మనదారుశిల్పాలు ప్రసారం 8-15 రేడియో వార్తాప్రసారం 8-25 గానసుధ 8-45 హిందీలో వార్తలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 భారతి భారతి (హైదరాబాద్ నుండి రిలే) 9-30 నాటకప్రహసనం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన, ప్రసారి సమాప్తి.

Printed by K. R. Pattabhiram B A. for the Proprietor of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher K R Nandagopal L M E R. Editor: Gora Sastry

కావలెను
ఒక ప్రముఖమైన వెజిటబుల్ ప్రొడక్ట్స్ కంపెనీకి దానిని ప్రారంభించుటకు
ఈ క్రింది సిబ్బంది కావలెను-
చీఫ్ మెకానికల్ ఇంజినీర్-చీఫ్ కెమిస్టు, చీఫ్ ఎలెక్ట్రికల్ ఇంజినీర్ మరియు ఫిటర్స్, వెజిటబుల్ పాండ్స్‌లో ప్రావీణ్యం కలవారు.)
అర్హతలు ఆశించే జీతము మొదలైన పూర్తి వివరాలతో దరఖాస్తులు కోరబడుచున్నవి
బాక్స్ నెం. 12 కేరాఫ్ ఆంధ్రభూమి